తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

27 జనవరి 2025

సంపుటి : 216

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
27 జనవరి 2025
సంపుటి : 216
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మండలానికో ఊరంటే ఏడాదైనా పూర్తి కావు

- ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్
మండలానికో ఊరు పేరిట ప్రభుత్వ పథకాలను అమలు చేయడం ప్రజలను మోసం చేయడమేననీ, ఈ రీతిన అమలు జరిపితే 60 ఏండ్లైనా పూర్తికావని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను వెంటనే

-మిగతా 2 లో



# ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

- ప్రత్యేక అతిథిగా ఇండోనేషియా ప్రెసిడెంట్
- కనుల పండువగా సాగిన కళా ప్రదర్శనలు
- ఆకట్టుకున్న పలు రాష్ట్రాల శకటాలు
- ఒక్కో రాష్ట్రం నుంచి ఒక్కో థీ మ్ తో ఏర్పాటు
- రాష్ట్రపతి, ఇండోనేషియా ప్రెసిడెంట్ ను స్వాగతించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,
దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

-మిగతా 2 లో




## రోల్‌మోడల్‌గా తెలంగాణ

- అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు
- 27 రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ
- మహిళా సాధికారతకు సర్కార్ పెద్దపీట
- రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తితో ముందుకు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

హైదరాబాద్ తరంగాలు
"తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నది. ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజాప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా

-మిగతా 2 లో



## పాలమూరును ఎండబెట్టింది నువ్వు కాదా..?

- పథకాలు ఇవ్వాలంటే దరఖాస్తులు అవసరమా?
- కలెక్టర్లతో తమ్ముడికి సలాం కొట్టిస్తున్నావ్ :
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

గజ్వేల్ తరంగాలు
పాలమూరు జిల్లా ఎండిపోవడానికి సీఎం రేవంత్ రెడ్డి, మారిన పార్టీల ప్రభుత్వాలే కారణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 'కేసీఆర్ హయాంలో పాలమూరు ఎండిపోయిందని' సీఎం రేవంత్ రెడ్డి కొస్గి మండలం చంద్రవంకలో చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

-మిగతా 2 లో



## హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం

- రెండు బోట్లలో చెలరేగిన మంటలు..
- 'భారతమాత ఫౌండేషన్' మహా హారతి కార్యక్రమంలో బాణసంచా పేలి ఘటన

హైదరాబాద్
హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో రెండు బోట్లలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే.. ఆదివారం గణతంత్ర దినోత్సవం

-మిగతా 2 లో

# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం

### సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం

- పరిశ్రమలు వస్తుంటే బీఆర్ఎస్ కండ్లు మండుతున్నాయి
- విద్యా ఉద్యోగాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెడతాం
- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభం



మహబూబ్‌నగర్ తరంగాలు
దేశ ప్రజల చూపు తెలంగాణ వైపు మళ్లేలా పథకాలను ప్రారంభించి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచామని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా

-మిగతా 2 లో



## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..!

-ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్‌వీ 15ఎఫ్ రాకెట్..!

హైదరాబాద్
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్టనున్నది. జీఎస్ఎల్వీ-ఎఫ్15

-మిగతా 2 లో

## జూలై తర్వాత జరిగిన ఆక్రమణలపై దృష్టి

- ఇప్పటి వరకు వంద ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గూగుల్ మ్యాప్‌లు, సర్వేఆఫ్ ఇండియా సహకారంతో ఆక్రమణల గుర్తింపు
- త్వరలోనే కూల్చివేతలుంటాయంటున్న హైడ్రా బృందం

హైదరాబాద్‌తరంగాలు
ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న చెరువులలో కబ్జాలను తేల్చాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. జూలై 2024లో హైడ్రా ఏర్పాటు తర్వాత చెరువుల్లో ఆక్రమణలను మొదట గుర్తించి ఆ తర్వాత పాత వాటిపై దృష్టి పెడదామంటూ హైడ్రా

-మిగతా 2 లో



# ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..

(మొదటి తరువాయి)

మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్ లో తొమ్మిది కిలోమీటర్ల మేర ఈ కవాతు కొనసాగింది.వేడుకల్లో భాగంగా ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుబియాంతో ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం వారు సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్చా' గీతాన్ని వాయించారు. అనంతరం హెలికాప్టర్‌లు ఆకాశం నుంచి పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టెన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు. ఇండోనేషియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం ఈ కవాతులో పాల్గొన్నది. మరో 190 మంది సభ్యుల బృంధం మార్చ్ నిర్వహించింది. లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది. అనంతరం ట్యాంక్ T-90 , BMP – 2 శరత్‌తోపాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్ సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో ఈ శకటాన్ని రూపొందించారు. 75వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళులు అర్పించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధదళాల అధిపతులతో కలిసి ఇండియా గేట్ సమీపంలోని జాతీయ యుద్ధస్మారకం వద్దకు చేరుకున్న ప్రధాని మోదీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతం పలికారు. అమరవీరుల స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ప్రధాని మోదీ ఆ తర్వాత సైనికవందనం స్వీకరించారు. స్మారకం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్శకుల పుస్తకంలో సంతకం చేసిన అనంతరం కర్తవ్యపథ్‌కు వెళ్లారు.

# రోల్‌మోడల్‌గా తెలంగాణ

(మొదటి తరువాయి)

నిలుస్తోంది. 2024 వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ధాన్యం పండింది. దేశంలోనే తెలంగాణ అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా నిలిచింది. ప్రభుత్వం తన మాటకు కట్టుబడి 27 రోజుల్లోనే రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసింది" అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గవర్నర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. రైతుల సంక్షేమం కోసం అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోంది. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చే రూ.500కే ఎల్‌పీజీ సిలిండర్ పథకం కింద రూ.433.2 కోట్ల సబ్సిడీని అందించింది. రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) 1,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ గురుకుల, హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచింది. దావోస్ సదస్సులో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ రికార్డు సృష్టించింది" అని గవర్నర్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. "స్వేచ్ఛ ప్రత్యేక హక్కుకాదు%ౌ% అది బాధ్యత" అన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం, సామరస్యం, అభివృద్ధి వైపు తెలంగాణ పయనిస్తోంది" అని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన పలువురు అధికారులకు ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారాలు అందజేశారు.

**అమరులకు సీఎం నివాళులు**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని అమరవీరుల సైనిక్ స్మారక్ వద్ద నివాళులర్పించి రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం

(మొదటి తరువాయి)


కోస్గి మండలం చంద్రవంచ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను, కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు సీఎం అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ.11.80కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తమ చిత్తశుద్ధిని నిరూపించు కుంటున్నామని అన్నారు. పదేండ్లుగా పక్కా ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజాధనాన్ని లూటీ చేసి కోట్లాది రూపాయలను బీఆర్‌ఎస్ నాయకులు వెనకేసుకున్నారని విమర్శించారు. విద్యా ఉద్యోగాల కల్పనలో అగ్రభాగాన నిలిచా మని, అధికారంలోకి రాగానే 55,163 మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చినట్టు తెలిపారు. కొడంగల్ గడ్డమీది నుంచి గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాను ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించాలని పని చేస్తుంటే బీఆర్‌ఎస్ నాయకులు కండ్లుమండి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమికి విత్తనం ఎంత అనుబంధమో.. రైతులకు సంక్షేమ పథకాలు సైతం అంతే అనుబంధంగా ఉంటాయని అన్నారు.

వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే.. గిట్టుబాటు ధర, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు. గతేడాది ఆగస్టు 15న 25 లక్షల మంది ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేసినట్టు తెలిపారు. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని అన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామని, ఏడాదికి ఎకరాకు రూ.12వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున రైతు భరోసాను చెల్లించబోతున్నట్టు చెప్పారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావని, అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని స్పష్టం చేశారు. అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు చొప్పున 10 లక్షల కుటుంబాలకు ఇవ్వనున్నట్టు తెలిపారు.

# 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..!

(మొదటి తరువాయి)

రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది. ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్–02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది. అయితే, జీఎస్‌ఎల్‌వీ–15 రాకెట్‌తో ఎన్‌వీఎస్ ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియ పూర్తయ్యిందని ఇస్రో ఆదివారం పేర్కొంది.ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది. జీఎస్‌ఎల్‌వీ–ఎఫ్ 15 రాకెట్ ఎన్‌వీఎస్–02 ఉపగ్రహాన్ని భూస్థిర లక్ష్యలో ప్రేవశపెడుతుందని పేర్కొంది. షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్‌వీఎస్–01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఇది ఎన్‌వీఎస్–02 ఉపగ్రహం ఎన్‌వీఎస్ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లను.. అలాగే తొలితరం ఉపగ్రహం ఎన్‌వీఎస్–01లో



ఉన్నట్లుగానే సీబ్యాండ్‌లో రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. నావిక్ (%చీఖజ×జ%) అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ.భారత భూభాగం నుంచి దాదాపు 1500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో వినియోగదారులకు ఖచ్చితమైన స్థానం, వేగం, సమయం సేవలను అందించడం దీని ఉద్దేశం. కొత్త శాటిలైట్‌తో దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించగా.. ఇతర శాటిలైట్ సెంటర్లు సహకారం అందించాయి. జీఎస్‌ఎల్వీ–ఎఫ్15 రాకెట్ జీఎస్‌ఎల్వీ సిరీస్‌లో 17వది కావడం విశేషం. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ కలిగిన 11వ రాకెట్. ఈ ప్రయోగం ద్వారా ఎన్‌వీఎస్–02 ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఇస్రో ప్రవేశపెడుతుంది.

## మండలానికో ఊరంటే ఏడాదైనా పూర్తి కావు

(మొదటి తరువాయి)

అమలు చేయాలని డిమాండ్ చేశారు. "మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచిందా? "అందరికీ అన్నీ" మాట మరిచి, నేడు "కొందరికే కొన్ని" పేరిట మభ్యపెడితే కాంగ్రెస్ నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించరు. ఎన్నికలప్పుడు అబద్ధపు హామీలను ప్రచారం చేసి "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేండ్లు ఓపిక పట్టడానికి మేము సిద్ధం. కానీ ఏరు దాటక తెప్ప తగలేసే మీ ఏడాది దగా పాలన చూసిన తర్వాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరు. పథకాలు రాని గ్రామాల్లో ప్రజలు తిరగబడతారు" అని కేటీఆర్ హెచ్చరించారు.

**మంద కృష్ణకు కేటీఆర్ శుభాకాంక్షలు**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. "అణగారిన వర్గాల ధిక్కారానికి ప్రతీకగా నిలిచి, తన రాజీలేని పోరాటంతో సామాజిక న్యాయ సాధన కోసం ఉద్యమిస్తున్న మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం ఆయా వర్గాలకు దక్కిన గౌరవం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పాలమూరును ఎండబెట్టింది నువ్వు కాదా..?

(మొదటి తరువాయి)

ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగింపు అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. కొడంగల్‌లో ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల వల్లనే పాలమూరు పూర్తిగా ఎండిపోయిందని, రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఆకుపచ్చగా పాలమూరును తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. ఈ విషయంలో పాలమూరులో దైవంగా కొలిచే గురుమూర్తి గుడి వద్దకు సీఎం రేవంత్ రెడ్డి వస్తే తాను కూడా వస్తానని, దీనిపై చర్చకు సిద్ధమని స్పష్టంచేశారు. కేసీఆర్ హయాంలో పాలమూరులో ప్రాజెక్టులు నిర్మించి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. రైతులకు బేడీలు వేయించి జైల్లో పెట్టించిన ఘనత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు సీఎంకు లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్తుంది తప్ప చేతలు కాదన్నారు. రైతు రుణమాఫీకి రెండు లక్షల కోట్లకు పైగా చెక్కును సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు అందించారని, డమ్మీ చెక్కులిచ్చిన చరిత్ర ఆయనకే దక్కిందని విమర్శించారు. రాష్ట్రంలో మరో 10 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వ పథకాలను అందించేందుకు ధరఖాస్తులు తీసుకొని చేతులు దులిపేసుకుంటున్నారని, మళ్లీ మళ్లీ దరఖాస్తులు తీసుకుంటూ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ జిరాక్స్ సెంటర్లకు గిరాకీ తెచ్చి పెడుతున్నారని ఆరోపించారు. ఒక్క ఇందిరమ్మ ఇల్లుగాని, ఒక రేషన్ కార్డ్ అయినా ఇచ్చావా అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిపోయిందని చెప్తున్న సీఎం.. హైదరాబాద్‌కు ఎందుకు 20 టీఎంసీల నీరు తీసుకెళ్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో 400 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సొంత తమ్ముడికి కలెక్టర్లతో సలాం కొట్టిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆయన మంత్రా, ఎమ్మెల్యేనా, ఏమైనా జెడ్పీటీసీనా అని, మీ తమ్ముడు వస్తే కలెక్టర్లు వచ్చి ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్, టీడీపీ పాలనలో కేవలం ఐదు మెడికల్ కాలేజీలు వస్తే, పదేండ్ల కేసీఆర్ పాలనలో 32 మెడికల్ కాలేజీలు తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.ం

## హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)

సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత పౌండేషన్ ఆధ్వర్యంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీగా బాణాసంచా కాల్చడంతో అదుపుతప్పి సాగర్‌లో ఉన్న రెండు బోట్లపై పడి మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా వ్యాపించిన మంటల్లో రెండు బోట్లు కాలి బూడిదయ్యాయి. ప్రమాద సమయంలో బోట్లలో సుమారు 20 మంది ఉండగా, ఇద్దరికి గాయాలయినట్టు సమాచారం. కాగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణి పాల్గొన్నట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా తదితర వివరాలు తెలియాల్సి ఉంది.

## జూలై తర్వాత జరిగిన ఆక్రమణలపై దృష్టి

(మొదటి తరువాయి)

అధికారులకు రంగనాథ్ సూచించారు. 'ప్రజావాణి'లో హైడ్రాకు వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఎక్కడైతే చెరువుల ఆక్రమణలు కొనసాగుతున్నాయో వాటిని మొదట క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు తగిన ఆధారాలు సేకరించే పనిలో హైడ్రా బృందం తలమునకలై ఉన్నది.ఇదే క్రమంలో ప్రభుత్వ స్థలాలు, పార్కులపై వస్తున్న ఫిర్యాదులను కూడా పరిశీలిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు హైడ్రాకు వచ్చిన మొదటి నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో సుమారుగా వెయ్యి వరకు ఓఆర్‌ఆర్‌లోని చెరువుల ఆక్రమణలకు సంబంధించినవే ఉన్నాయి. ఆగస్టు నుంచి ఇప్పటి వరకు ఆయా చెరువుల్లో ఆక్రమణలు ఎలా జరిగాయన్న దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు సంబంధించి స్థానికులు, ఫిర్యాదుదారులను కలిసి వివరాలు సేకరిస్తున్నారు. ముఖ్యంగా పదిహేను మంది హైడ్రాకు సంబంధించిన అధికారులు ఈ పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. తాము సేకరించిన సమాచారాన్ని హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత వాటిపై చర్యలకు సంబంధించి నిర్ణయం జరుగుతుంది. అయితే తమ వద్దకు వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి ఇరుపక్షాలను హైడ్రా ఆఫీసుకు పిలిచి మాట్లాడి ఆ తర్వాత సంబంధిత శాఖల అధికారుల నుంచి సమాచారం తీసుకుని ఆ తర్వాత కూల్చివేతలకు వెళ్తామని హైడ్రా బృందం చెబుతున్నది. వందకు పైగా ఫిర్యాదులపై గ్రౌండ్‌వర్క్ పూర్తయిందని, త్వరలోనే వీటికి సంబంధించి చర్యలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

# కాటమయ్య గుడి నిర్మాణానికి భారీ విరాళం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.





**-రూ "50,116/-యాభైవేలు నూటపదహార్లు**

**-విగ్రహ ప్రతిష్టాపనకు సమ్మి గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఇంటికన్నె గౌడ కులస్తులు**

**కేసముద్రం, జనవరి 26, (తరంగాలు)**

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి) గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ,,50,116/- (యాభై వేల నూట పద హార్లు రూపాయలు )రూపాయల భారీ విరాళం అందజేశారు...ఈ సందర్భంగా ఇంటికన్నె గౌడ సంఘం అధ్యక్షుడు గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటికన్నె గ్రామంలో గౌడ కులస్తులు 5 గుంటల స్థలంలో శ్రీ కంఠమహేశ్వరుడి గుడి నిర్మించుకుంటున్న విషయం తన దగ్గరకు వెళ్లి తెలియజేయగానే సమ్మయ్య గౌడ్ ఒక గౌడ కులస్తుడిగా మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులుగా వెంటనే స్పందించి గుడి నిర్మాణం కొరకు 50 వేల నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయం అందించడం వారి గొప్ప ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు...మేము అడగగానే వెంటనే మమ్మల్ని ఆదరించి మాపై ప్రేమతో మా గౌడ కులస్తుల అభివృద్ధికి తోడ్పడుతూ మాకు అండగా నిలబడడమే కాకుండా ఇంతటి సహాయాన్ని అందించడం గర్వించదగ్గ విషయమనీ,మాకు భరోసా కల్పిస్తున్న వ్యక్తి సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి మా గౌడ సంఘం తరఫున ఎల్లవేళలా అండదండలు ఉంటాయని, ఇటువంటి వ్యక్తినే ప్రజలు కావాలను కుంటున్నారని అన్నారు. అదేవిధంగా యూత్ అధ్యక్షులు నలమాస సందీప్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఎన్నో గుడి నిర్మాణాలకు విరాళాలు అందజేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వ్యక్తి ఎలాంటి పదవులు లేకుండా మండల కేంద్రంలో ని ఏ గ్రామానికి చెందిన వారైనా వచ్చి అన్నా మాకు మీ సహాయం కావాలి అని అడగగానే ఏదో ఒక సహాయం రూపంలో విరాళాలు అందజేస్తున్న గొప్ప మనసున్న ప్రజల మనిషి, ప్రజా సేవకుడు, అందరివాడు చిలువేరు సమ్మయ్య గౌడ్ అలాంటి వ్యక్తికి అన్నివేళలా మాతోపాటు అందరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కోరుకుంటూ మేము కూడా వారికి తోడుగా ఉంటామని ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ సమ్మయ్య గౌడ్ ను అభినందించి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా హాజరవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంటికన్నె గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర కుమారస్వామి, కోశాధికారి కదిర రాజు, సభ్యులు గంధసిరి చిన్న మల్లయ్య,దొమ్మటి రాజు,కదిరి శీను,కోతి బాల జగన్ గౌడ్,నల మాస సందీప్, గంధసిరి వెంకటేష్, గంధసిరి మల్లేష్,వర్ధిల్లి రాజు,చిర్ర ప్రభాకర్,అంబాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అందరూ చదవాలి..అందరూ ఎదగాలి..

**-నిమ్మలగూడెం పాఠశాల రిపబ్లిక్ డే వేడుకల్లో వక్తలు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 26(తరంగాలు):**

అందరూ చదవాలి అందరూ ఎదగాలని పంచాయతీ సెక్రెటరీ కృష్ణకుమారి,ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లు అన్నారు. ఆదివారం చుంచుపల్లి మండల పరిధిలో ఉన్న నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంచాయతీ సెక్రెటరీ కృష్ణకుమారి, ప్రధానోపాధ్యాయులు మద్దెల శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే మనకు నిజమైన స్వాతంత్రం సిద్ధించినట్లు అని పేర్కొన్నారు. భారతదేశంలో భారత జాతి గర్వించదగ్గ మహానుభావుడు భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ అపరిమిత మేదస్సుతో భారతదేశ సమకాలీన సామాజిక పరిస్థితులను ఆకలింపు చేసుకుని ఎంతో త్యాగముతో రెండు సంవత్సరాల 11 నెలలు శ్రమించి 395 ఆర్టికల్స్ 106 సవరణలతో కూడిన ప్రపంచమే కొనియాడదగ్గ భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని



వివరించారు. ఆ రాజ్యాంగమే నేడు భారతదేశ సమగ్ర అభివృద్ధికి సమైక్యతకు శాంతి సమాధానాలకు దశ దిశ నిర్దేశాన్ని చూపిస్తూ దిక్సూచిగా నిలుస్తున్నదని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కొంతమంది స్వార్థపరులు నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉన్నదని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. అనంతరం తల్లిదండ్రులతోనూ విద్యార్థిని విద్యార్థులతోనూ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల ప్రగతిని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు రూపాయలు 2 విలువైన బహుమతులను స్వయంగా తన సొంత సౌజన్యంతో ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల అందించారు. రెండవ తరగతి చదువుతున్న శ్రీవిద్య అనే విద్యార్థిని తల్లిదండ్రులైన వెంకట లక్ష్మణరావు సుకన్య తమ సొంత సౌజన్యంతో విద్యార్థిని విద్యార్థులందరికీ పెన్సిళ్లను రబ్బర్లను ఎరేజర్లను అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కవి గాయకులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆలపించిన వెలుగునీడలు చిత్రంలోని పాడవోయి భారతీయుడా ఆడి పాడవోయి విజయ గీతిక అనే గీతం అందరిని అలరించి ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, పంచాయతీ కార్యదర్శి కృష్ణకుమారి, సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహమద్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శాంతకుమారి, వైస్ చైర్మన్ బండి రమేష్, అంగన్వాడి టీచర్లు ప్రమీల, కవిత, ఆశా వర్కర్ సరోజ, గ్రామ పెద్దలు బండి వెంకన్న, పాఠశాల సిబ్బంది లావణ్య, రజిత, నరేష్, విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను సౌజన్యంగా అందించిన వెంకట లక్ష్మణరావు, సుకన్య, శనగలక్ష్మయ్య తుంపుర లక్ష్మయ్య తుంపురు పద్మ, భువనేశ్వరి వెంకటేశ్వర్లు, బరగడి స్వామి, దినేష్, శంకర్ తదితరులతోపాటు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో త్యాగధనుల ఆశయాలను నెరవేర్చుదాం

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**-కొత్వాల ఆధ్వర్యంలో పాల్వంచలో పలు ప్రాంతాల్లో పతాకావిష్కరణ**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 26 (తరంగాలు)**

భారతదేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో త్యాగధనుల ఆశయాలను అందరు నెరవేర్చాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో పాల్వంచ పట్టణంలో పలు చోట్ల పతాకావిష్కరణ జరిపారు. పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. రాజీవ్ కూరగాయల మార్కెట్, నటరాజ్ సెంటర్, కరకవాగు, అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్, పాత పాల్వంచ, నవభారత్ సెంటర్లలో కొత్వాల పతాకావిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఐ ఎన్ టి యు



జిల్లా అధ్యక్షులు ఎస్ ఎ .జలీల్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామ కృష్ణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, కనగాల నారాయణరావు, తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, చాంద్ పాషా, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి,ఉండేటి శాంతివర్ధన్, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి,బాలూ నాయక్, చెన్నూరి రాము,మాలోత్ కోటి నాయక్, కె.ప్రవీణ్, రషీద్, షఫి, గణేష్, ఖాజామియా, కరీం,




మాదిరాజు మధు,యాదయ్య, దేవి,మీసా లింగయ్య, చేరాలు, అజిత్, సులేమాన్ ఖాన్, మస్నా శ్రీను,శనగ రామచందర్, అగ్నిమండల భాస్కర్,సందు ప్రభాకర్, కూరగాయల సత్యనారాయణ,యాకుబ్,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఘనతంత్ర వేడుకలు



**మఠంపల్లి, జనవరి26,తరంగాలు**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో ఘనతంత్ర వేడుకలు ప్రభుత్వకార్యాలయాలలో, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్బంగా అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమపధకాలను అర్హులైన వారికి అందించారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ మంగనాయక్, మండల అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్, ఎం ఇ ఓ వెంకటాచారి, ఏ ఓ శ్రీనివాస్, ఎస్ ఐ పి. బాబు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

**-పథకాల కొనసాగింపు నిరంతర ప్రక్రియ**

**-మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 26(తరంగాలు) ఖమ్మం :**

పాలేరు : పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ , తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని నేలకొండపల్లి మండలంలో కొంగర గ్రామాన్ని , ఖమ్మం రూరల్ లో ఆరెంపుల గ్రామాన్ని, తిరుమలాయపాలెంలో ఏలువారి గూడెం గ్రామాన్ని, కూసుమంచిలో ధర్మ తండా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి , ఖమ్మం రూరల్ మండలాల్లో నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని ఆయన చెప్పారు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించుకుంటున్నామని పేర్కొన్నారు. లిస్టులో పేరు రాలేదని అభద్రతకు గురి కావద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 26,(తరంగాలు):**



మండల లోనితహసీల్దార్ కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంఆర్ ఓ శంకరయ్య అనంతరం మాట్లాడుతూ76 సంవత్సరాల భారతదేశ చరిత్రలో భారత దేశ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగరవేయడం భారతదేశం యొక్క గర్వంగా భావించాలి. పీడిత ప్రాంతాలు ఎన్నో పోరాటాలను ఎదుర్కొని ఎందరో మహానీయుల ప్రాణ త్యాగాల వల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం ఒకెత్తయితే వచ్చిన భారతదేశ స్వాతంత్రాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామంటే కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పుణ్యమే.. 1950 జనవరి 26ను భారత రాజ్యాంగ ఆవిర్భావం ఆమోదం పొందిన దినంగా ఆచరిస్తున్న తరుణంలో గణతంత్ర దినోత్సవమే రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవంగా పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేశ ప్రజలు గమనించాలి. బ్రిటిష్ పాలకుల చేతిలో నుండి భారతదేశాన్ని రక్షించుకోగలిగినప్పుడు ఏలాంటి పరిస్థితులు దేశంలో నెలకొల్పబడినాయో దేశ ప్రజలమైన మనమందరము దేశ ప్రజలమైన మనమందరం గుర్తుకు తెచ్చుకోవాలి. భారత రాజ్యాంగం అనగానే చిన్న చూపుగా భావిస్తున్న మేధావులకు ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకోవడం ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దు. గణతంత్ర దినోత్సవం సాక్షిగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు ప్రతిపక్షాలు ఐక్యవేదికలుగా జాతీయ జెండాను ఎగురవేస్తూ గణతంత్ర దినోత్సవాలను ఎంత ఘనంగా నిర్వహిస్తున్నామో రాజ్యాంగ పీఠికను చదువుతూ భారత రాజ్యాంగాన్ని అంతే గౌరవించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమన్, ఎ. ఓ కరుణాకర్ రెడ్డి,డి టి కాశిమ్ నాయక్,ఆర్ ఐ. అనిల్ బాబు,రెవిన్యూ, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు.

**-ఇందిరమ్మ రాజ్యం లో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుంది.**
**-నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలి.**
**-ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ.**
**-రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ**
**-ఇండ్లు, నూతన రేషన్ కార్డులను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి,**
**-జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు**

**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 26,తరంగాలు**
సంక్షేమ రాజ్యానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిల్చిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ అలాగే జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట మండలం, కె టి అన్నారం గ్రామంలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిధిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకి ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు అనే నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తమని తెలిపారు.ప్రజలందరు కలిసి ఎన్నకున్న ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరం లోనే ఆరు గ్యారెంటీ లు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12,000 ఈరోజు నుండి ఇస్తున్నామని అన్నారు.భూమిలేని రైతు కూలీల కొరకు 12,000 ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకి ఇళ్ళు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్ల గా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తు లు స్వీకరిస్తున్నామని,పరిశీలన చేసి అర్హత ఉంటే అందరికి అందజేస్తామని తెలిపారు.అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని అలాగే ప్రజలు ఎవరికైనా అర్హత లేకుండా పథకాలు పొందితే తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.అందరికి సంక్షేమ పథకాలు అమలు చేయుటకు గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని క్యాబినెట్ అంత నిరంతరం కృషి చేసి సంక్షే మ పథకాలు చివరి వ్యక్తి వరకు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.సభకి అధ్యక్షత వహించిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు పార్టీలు ఇచ్చిన వాగ్దానాల మేరకు అన్ని పథకాలు అందజేయాలనీ, అధికారంలో ఎవరు ఉన్న ప్రజలకి ఏమైతే అత్యవసరం ఉంటాయో వాటిని గుర్తించి ఒక్కొకటి అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలిపారు. కాళేశ్వరం నీరు గతంలో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల తోపాటు కోదాడ కొంతమంది బాగానికి నీరు ఇచ్చి రైతులను ఆదుకున్నామని రైతులు ఇబ్బంది పడుతున్నారని నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించి రైతులని ఆదుకోవాలని అన్నారు. ఈ రోజు విడుదల చేసిన నాలుగు పథకాలు అర్హులైన అందరికి ఇవ్వాలని, ఎవరికైనా రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదం తో 13 నెలల క్రితం అధికారం లోకి వచ్చి నేడు ఒకేరోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలు ప్రారంభించటం శుభపరిణామము అని,ఎన్నికలో ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేస్తున్నామని తెలిపారు. పేదవానికి పదేండ్ల క్రితం పక్కా ఇళ్ళు నిర్మించామని మళ్ళీ ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్ళు కట్టుకునే ప్రతి పేదవానికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు అనే నాలుగు పథకాలు అమలు చేస్తామని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ప్రజాపాలన గ్రామ సభలో సంక్షేమ పథకాల జాబితా లో పేరు లేకపోతే ఆందోళన పడాల్సిన అవసరం లేదు ఆ జాబితా ప్రజాపాలన, కుల గణన, మీ సేవలో దరఖాస్తు చేసుకున్న పేర్లు మాత్రమే చివరి జాబితా కాదు అని రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ అన్నారు.నేడు ప్రారంభించిన నాలుగు పథకాలకు పథకం వారీగా మరోసారి కింద చూపిన విధంగా అర్హతలనుకలెక్టర్ ప్రజల కి తెలియపర్చారు

**-రేషన్ కార్డులు.**
ప్రజాపాలన గ్రామ సభలో చదివిన పేర్లు గతంలో ప్రజాపాలన సభలో, కులగణన సర్వేలో, మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న పేర్లు మాత్రమే అని ఆ జాబితాలో పేర్లు లేకపోతే ఆందోళన పడకుండా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు కొరకు మెట్ట పొలం ఏడున్నర(7.20) ఎకరాలు,తరి పొలం మూడున్నర (3.20) ఎకరాలు ఉన్నవారు అర్హులని,గ్రామీణ ప్రాంతం లో 1,50,000 ఆదాయం అలాగే పట్టణ ప్రాంతం లో 2,00,000 ఆదాయం ఉన్నవారు అర్హులని అంతకు మించి ఆదాయం ఉన్న, పరిధికి మించి పొలం ఉన్న,కుటుంబ సభ్యులలో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఉన్న, ఆదాయ పన్ను కట్టిన వారు రేషన్ కార్డుకి అనర్హులు అవుతారని తెలిపారు.అర్హులైన చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు ఇస్తామని అప్పటి వరకు నిరంతరం రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వారు కొత్త కార్డు కొరకు , పిల్లల పేర్లు రేషన్ కార్డులో లేకపోతే అదనపు కుటుంబ సభ్యులుగా రేషన్ కార్డులో చేర్చుటకు ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రం లో దరఖాస్తు ఎప్పుడైనా చేసుకోవచ్చుని కలెక్టర్ అన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లు.**
యస్ సి, ఎస్టీ లకు 6 లక్షలు, బి సి, అగ్రవర్ణ పేదలకు 5 లక్షలు పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని ప్రభుత్వం తరుపున అర్హులైన ఇల్లు కట్టుకునే యస్ సి, ఎస్టీ వర్గాలకి చెందిన వారికి 6 లక్షలు, బి సి అలాగే అగ్రవర్ణ పేదలకు 5 లక్షలు ఆర్థిక సహాయం చేయబోతుందని గ్రామ సభలలో చదివిన జాబితాలో పేరు లేకపోతే ఎంపిడిఓ కార్యాలయం లోని ప్రజపాలన సేవ కేంద్రం లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.మొదట సొంత స్థలం ఉన్న పేద వారికి ప్రాధాన్యతనిస్తూ దశల వారీగా అందరు ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

**రైతు భరోసా....సాగు చేయు ప్రతి ఎకరానికి 12000**
ఈ పథకం ద్వారా సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కొరకు సంవత్సరానికి రెండు విడుతలలో కలిపి 12000 ఆర్థిక సహాయం చేస్తారని అర్హులైన వారి జాబితా లో పేరు లేకపోతే ప్రజాపాలన సేవ కేంద్రం లో దరఖాస్తు చేసుకోవాలని తదుపరి అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సేద్యం చేయు భూమికి రైతు భరోసా వర్తించేలా చూస్తారని తెలిపారు

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.....రైతు కూలీలకి 12000**
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని నిరుపేద రైతు కూలీలకి తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి రెండు విడుతలలో 12000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందని 2023-24 ఆర్థిక సంవత్సరం లో 20 రోజులు ఉపాధి హామీ పథకం చేసి భూమి లేని వారు అర్హులు....అర్హత ఉండి పేరు లేకపోతే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రం లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు .పై నాలుగు పథకాలకి ఎలాంటి పైరవిలకి ఆస్కారం లేకుండా కుల,మతాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం కె టి అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 123 లబ్ధిదారులు ఉన్నారని (స్థలం ఉన్న వారు 101,స్థలం లేనివారు 33) వారిలో ఉయ్యాల ఉమ, వీరమళ్ళు యమున, నక్కల సుస్మిత, కొప్పు ఉమ, సాహిని రెస్మా లకి,నూతన రేషన్ కార్డులు 104 మంది లబ్ధిదారులు ఉన్నారని వారిలో కప్పల మౌనిక, మాద్గుల రమణ, నక్కల సంధ్య, కొణిదెల సుస్మా, వీరమళ్ళు త్రివేణి లకు అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 18 మంది లబ్ధిదారులున్నారని వారిలో గంధం లక్ష్మమ్మ, సామ లక్ష్మమ్మ, కూరెళ్ల జానకమ్మ, మహిళరావు శాంతి, షేక్ షాతాబి లకి అలాగే రైతు భరోసా కింద 865 మంది రైతులకి చెందిన 1502 ఎకరాలు సాగు చేయుటకు యోగ్యత ఉందని గుర్తించటం జరిగిందని ఎకరానికి 6000 చొప్పున కప్పల పద్మ, నక్కల యాదమ్మ, కప్పల మంగమ్మ లకి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా అర్హత పత్రాలు అందజేశారు.
మిగిలినా వారికి శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పథకాల అర్హత పత్రాలు లబ్ధిదారులకి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ వేణు మాధవ్,డి ఆర్ డి ఓ వి వి అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారీ రాజేశ్వర్,డి పి ఓ నారాయణ రెడ్డి,తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపిడిఓ,పంచాయతీకార్యదర్శి,అధికారులు సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారి గా ప్రదీప్ రెడ్డి



**మఠంపల్లి, జనవరి 26,తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల అటవీశాఖ అధికారిగా నలబోలు ప్రదీప్ రెడ్డి ఆదివారం జరిగిన ఘనతంత్ర వేడుకల్లో ఉత్తమ అధికారిగా ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా పలువురు అధికారులు, నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## శ్రీ రాగాలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 26(తరంగాలు):**
కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని మేదర బస్తీలో ఉన్న శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాజమాన్యం అధిపతులు మల్లారపు వరప్రసాద్ కవితలు ముందుగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పులమాల వేసి వేడుకలు ప్రారంభించారు. ప్లే స్కూల్ చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్సులు అలరించాయి. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరిచాయి. స్టూడెంట్స్ స్టాఫ్ ల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సంధ్య, కౌసర్, సర్వేశ్వర రావు, రాంబాబు, రేష్మ, నౌషిన్, గౌరీ, శోభ, జ్యోతి, ధన లక్ష్మి, రాంసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

**-ఈ ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది - గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్**
**-కల్వల టీజీ మోడల్ స్కూల్ విద్యార్థులకు 20వేల రూపాయల బహుమతులు బహుకరణ సమ్మి గౌడ్ ఫౌండేషన్**



**కేసముద్రం, జనవరి 26, (తరంగాలు)**
కేసముద్రం మండలం కల్వల తెలంగాణ ఆదర్శ పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు..ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నవీన్, అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులు గా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి,సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్న పాల్గొన్నారు.. చైర్మన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు అని, కల్వల గ్రామానికి, కన్న తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు.. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్నమాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదవండి మన గ్రామీణ ప్రాంత బిడ్డలం.. ఈ కల్వల అనే చిరుగ్రామం ఐన ఈ పాఠశాల లో మీ నుండి ఒక జిల్లా కలెక్టర్, ఐపీఎస్, లాంటి ఉన్నతమైన పోలీసు అధికారులు, డాక్టర్లు,ఇంజనీర్లు అయ్యే విధంగా మీ లక్ష్యాలు పెట్టుకొని మీరు ఉన్నత స్థానంలోకి ఎదిగి ఒకరికి చేయి చాపే విధంగా ఉండకుండా మీరే ప్రజలకు ఉపయోగపడే విధంగా అత్యన్నత స్థానానికి మీరు ఎదిగి కొన్ని వేల మందికి అండగా నిలబడాలి అని అభిప్రాయపడ్డారు..నెల్సన్ మండేలా అన్నట్టు ఈ ప్రపంచాన్ని మార్చే శక్తి ఒక్క విద్య కు మాత్రమే ఉందని మీరంతా బాబా సాహెబ్ అంబేద్కర్,నెల్సన్ మండేలా వారసులు కావాలని కోరారు..మీరు బాగా చదువుతారు అని ఈరోజు గెలుపొందిన విద్యార్థులకు నా సొంత ఖర్చులతో 20,000 రూపాయల తో షీల్డు తయారుచేసి మీకు బహుమతిగా అందచేయుచున్నాను అలాగే రాబోయే పదవ తరగతి పరీక్షలలో పదికి పది మార్కులు ఎంతమంది విద్యార్థులు తెచ్చుకుంటే అంతమంది కి వా ఒక్కొక్కరికి రూ,,10,116 చొప్పున తిరిగి బహుమతిగా అందచేస్తానని సభాముఖంగా తెలియజేసారు..కాబట్టి ప్రతి విద్యార్థి బాగా కష్టపడి చదవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష పిచ్చయ్య గండి శీను ఎల్లగౌడ్ అశోక్ పెద్దగోని రవి, ఆటో యూనియన్ వారు,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హుజూర్ నగర్, జనవరి 26,తరంగాలు**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ గణతంత్ర వేడుకలలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులకు శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నూటికి నూరు శాతం అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని నాలుగు పథకాలను లాంఛనంగా ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మన్సూర్ అలీ అన్నారు. కొత్తగా గ్రామ వార్డు సభల్లో అర్హులైన లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందకుండా ప్రజా ప్రభుత్వంలో అర్హత కలిగిన చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో హుజూర్ నగర్ మున్సిపాలిటీలో ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ కార్యాలయంలో సంఘుబంధం కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో పాల్గొని జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి జాతీయ గీతం ఆలపించారు. ప్రభుత్వాధికారులకు ప్రజాప్రతినిధులకు వివిధ పార్టీల నాయకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులతో కలిసి తేనేటి విందుని స్వీకరించారు.

# వేంసూరు మండలంలో కాంగ్రెస్ పథకాలు ప్రారంభం

**-పథకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 26(తరంగాలు) ఖమ్మం :**
వేంసూరు మండలం చిన్న మల్లెల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డ్ లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. లబ్ధిదారులకు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో,స్పెషల్ ఆఫీసర్,ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఏటీఎం, ఏవో,ప్రభుత్వ అధికారులు,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,వేంసూరు మండలం పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళా,యూత్,ఎన్ఎస్ యు ఐ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-మిర్యాలగూడ ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహణ**
**-జాతీయ జెండా ఎగరవేసిన యూనియన్ అధ్యక్షులు ఎన్ వీ ఎన్ బ్రహ్మాచారి**






**మిర్యాలగూడ ఆర్సీ, 26జనవరి, తరంగాలు:** మిర్యాలగూడ ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఎన్ వీ ఎన్ బ్రహ్మాచారి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మిర్యాలగూడ ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ సోదరులకు లేబర్ కార్డ్స్ ఇశ్రామ్ కార్డ్స్,ఐడి కార్డులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ ఐడి కార్డులు, ఇశ్రామ్ కార్డులు తప్పకుండా తీసుకోవాలన్నారు. యూనియన్ లోసభ్యత్వం తప్పకుండా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్ వీ ఎన్ బ్రహ్మాచారి,ఉపాధ్యక్షులు,హరి బండి సురేష్, ప్రధాన కార్యదర్శి, రవికుమార్, సహకార దర్శి, రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి, హమీద్, ప్రచార కార్యదర్శి, నరసింహ చారి, ప్రచార కార్యదర్శి,సైదులు, కోశాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల పాటు ప్రజలకు సేవ చేయడం సంతోషంగా వుంది

**-సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు**
**-మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 26,తరంగాలు**
మున్సిపల్ చైర్మన్ గా ఐదేళ్ల పాటు ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా వుందని సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఆదివారం నాడు సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం నందు జరిగిన గణతంత్ర వేడుకలలో కమీషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవి కాలంలో సూర్యాపేట పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేశానని అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో సూర్యాపేట పట్టణ సమగ్ర అభివృద్ధి కి నిధులు తీసుకుని వచ్చి పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఐదేళ్లపాటు ప్రజలకు సేవలు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు పలుచోట్ల పార్క్ లు, ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, మెయిన్ రోడ్ నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. తాము అధికారం చేపట్టిన తరువాత కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు మున్సిపాలిటీ కార్మికులు అసాధారణ సేవలను అందించారని, వారికి ధన్యవాదములు తెలిపారు. పారిశుధ్య కార్మికులు నిరంతరం పనిచేయడం ద్వారానే పట్టణం పరిశుభ్రంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఫ్లోర్ లీడర్ లు కాంగ్రెస్ పార్టీ కక్కిరేణి శ్రీనివాస్, బిజెపి పల్స మహాలక్ష్మి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగాగణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 26 (తరంగాలు)**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని అట్టహాసంగా అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోక ఆదినారాయణ,చిర్రా రవి మాట్లాడుతూ....డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం నేడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యత బద్ధంగా అమలు జరుగుతుందని,అటువంటి మహనీయులు మరెందరు వారు చేసిన త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛ జీవులుగా ఉన్నామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఖమ్మం ప్రెస్ క్లబ్ ను సుందరంగా రూపుదిద్దుకోవడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తన సొంత ఖర్చులతో రంగులు వేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ రావు,యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,సీనియర్ జర్నలిస్ట్ రామ్ శెట్టి విజేత, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, నరేంద్ర, వెంకటకృష్ణ,అంతోటి శ్రీనివాస్, సంతోష్, హుస్సేన్, పులి శ్రీను, పానకాలరావు, వినోద్, ఈశ్వరి,ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, బి.అప్పారావు/తరంగాలు జిల్లా బ్యూరో, మందుల వెంకటేశ్వర్లు, రోజా,మోదుగు శ్రీధర్, తిరుపతిరావు, వెంకటరెడ్డి,శ్రీనివాస్,శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు










**వర్ధన్నపేట,26జనవరి, తరంగాలు :**
భారతదేశ రాజ్యాంగం చాలా గొప్పదని,ఇతర దేశాలకు స్ఫూర్తిదాయకమని విద్యాసంస్థల నిర్వహకులు అన్నారు. వర్ధన్నపేట పట్టణ శివారు లోని కొండూరు క్రాస్ రోడ్డు వద్ద గల అల్ఫోర్స్ పాఠశాలలో దేశ ఔన్నత్యాన్ని మరియు జాతీయ నాయకుల త్యాగాలను చాటిచెప్పేలా అల్ఫోర్స్ గణతంత్ర ఉత్సవ్ – 2025 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల నిర్వహకులు హాజరై జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి జనవరి 26న ప్రపంచంలో ప్రత్యేకత సంతరించుకున్నదని మరియు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు నాంది అని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ భారతదేశ ప్రజలకు ఎనలేని సేవలు చేశారని,వారి కఠోర శ్రమ మరియు నిరంతర కృషితో భారత రాజ్యాంగాన్ని అతి తక్కువ సమయంలో రూపొందించి ప్రపంచంలోనే మిగతా దేశాలకు ధీటుగా చేశారని కొనియాడారు. దేశంలోని ప్రజలందరికి అభివృద్ధి ఫలాలు అందేటట్టుగా మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచే విధంగా రాజ్యాంగాన్ని తయారు చేసి చరిత్ర పుటల్లో నిలిచిపోయినటువంటి మహనీయులు వారని తెలిపారు. భారతదేశ స్వతంత్రానికి ప్రాణాలను త్యాగం చేసి చరిత్రపుటల్లో నిలిచిపోయిన పోరాట యోధుల మార్గదర్శకాలను పాటించాలని మరియు వారు చూపెట్టినటువంటి మార్గంలో కొనసాగాలని తెలుపుతూ సమాజానికి హితంగా ఉండాలని సూచించారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి, తెలంగాణ రాష్ట్ర రథసారధి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నో సాంఘీక సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా విద్య, వైద్య రంగాలకు ఎక్కువ నిధులను కేటాయిస్తూ మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన పయనింపజేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతున్నారని కొనియాడారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి భారతావని గొప్ప అవని, “వినరా వినరా సోదర – భారతదేశం అద్భుతాలు”, “భారత దేశ సంస్కృతి వైభవ్” నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు 150 మంది విద్యార్థులు వివిధ దేశనాయకుల వేశధారణలో విచ్చేసి ప్రాంగణానికి మరింత వన్నె తెచ్చారు. విద్యార్థులు చేసిన “భారత్ మాతాకి జై”, “హమారా భారత్ – శ్రేష్ట్ భారత్ – స్వచ్ భారత్”, “మహాత్మాగాంధీకి జై”, “రాజ్యాంగ పితామహుడు 3 “ నినాదాలు – దేశభక్తిని చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో కళాశాలల, పాఠశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం





**-ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**జఫర్గఢ్ ప్రతినిధి,జనవరి 26 (తరంగాలు ):** మండలంలోని అల్వార్ బండ తాండలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ....పదేళ్ల తర్వాత గ్రామ సభలలోనే నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నేరుగా అందిస్తుంది కాబట్టే గ్రామాల్లో పండుగ వాతావరణం తో పాటు ప్రజలు సంతోషంగా ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను సంవత్సర కాలంలోనే అమలు చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో నిరుపేదలు లేని సమాజాన్ని నిర్మించాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. ఈరోజు రాష్ట్రంలో రెండు పండుగలు జరుపుకుంటున్నామని, గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని ప్రతిష్టాత్మకంగా ఉన్న ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కడియం శ్రీహరి పాలనలో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎంపీ అన్నారు. ఒక్క ఏడాది పాలనలోనే 750 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత కడియం శ్రీహరికి దక్కుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణలో విద్యా వ్యవస్థను తీర్చిదిద్దడం జరుగుతుందని, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించడం జరుగుతుందని త్వరలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కూడా గురుకులాన్ని ప్రారంభించక పోతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో 16 ఏళ్ళ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజా ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం, ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పించిందని, నిరుపేదలకు 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం కల్పించిందని, ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సహాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. గత 10 సంవత్సరాల నుంచి రేషన్ కార్డుకునోచుకుని అనేక కుటుంబాలకు ఈరోజు మంజూరు చేస్తున్నట్లు, ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వివరించారు. రాష్ట్రం ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగాలేకున్న ప్రజాసంక్షేమానికి నిరంతరం తపిస్తూ సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల పరంగా ఎన్నో అవరోధాలు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ లతో పాటు అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓవెంకన్న , స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవోసుమన్ , ఎంఆర్ఓశంకరయ్య , ఎంఈఓ, పిఎసిఎస్ చైర్మన్ కరుణాకర్ రావు , జిల్లా నాయకులుబానోత్ రాజేష్ నాయక్,మార్కెట్ వైస్ చైర్మన్ ఐలేయ్య , మంచాల ఎల్లయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి,మారపల్లి ప్రభాకర్, అశోక్ ఇతర అధికారులు కార్యదర్శులు రాజు, విజయ్, ప్రశాంత్ ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని కాదు... కమ్యూనిస్టు ఐలయ్య





**-సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం కేంద్ర నాయకులు బి.వెంకట్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 26(తరంగాలు):** కాసాని కాదు... కమ్యూనిస్టు ఐలయ్య అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. ఆదివారం దివంగత కాసాని ఐలయ్య సంతాప సభ సుజాతనగర్లో జరిగింది. ఈ సంతాప సభను భద్రాద్రి కొత్తగూడెం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో వారుపాల్గొని మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే నాయకులలో కొద్ది మందికే స్థానం లభిస్తుందని అందులో కాసాని ఒకరని అన్నారు. ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకే కాదు, పార్టీకి తీరని లోటని అన్నారు. 50 సంవత్సరాలలో అనేక ఉద్యమాలు చేశారని ఈ కాలంలో నేటి యువతకి ఆదర్శప్రాయు అయ్యారున్నారు. బతికున్నప్పుడు త్యాగం చేసి చనిపోయిన కూడా తన పార్థివ దేహం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని మెడికల్ కళాశాలకు ఇవ్వటం కూడా అతి పెద్ద త్యాగమని అన్నారు. ఇటువంటి నాయకులు నేటి సమాజానికి చాలా అవసరం అని నేటి రాజకీయ నాయకులు ఈయనను చూసి స్ఫూర్తి పొందాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ నేటి తరం నాయకులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఇళ్ల స్థలం, పోడు భూముల పోరాటాలలో ఎనిమిది వేల ఎకరాలు భూమిని పేదలకు పంచారని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా మాట్లాడుతూ నేటి తరంలో ఇలాంటి నాయకులు అరుదుగా కనిపిస్తారని తన కోసం కాకుండా జీవితాంతం జనాల కోసం బతికిన ఒకే ఒక వ్యక్తి కాసాని అని అన్నారు. అనేక సమస్యలపై గుండె ధైర్యంతో పోరాడారని తన మరణం కూడా జనాల కోసం పనిచేసే విధంగా ఉండాలని పరితపించిన వ్యక్తి ఆయనని అన్నారు. గొప్ప విప్లవకారుడని తన వ్యక్తిగత కుటుంబం కోసం ఏనాడు పనిచేయలేదని చుట్టూ ఉన్న ప్రజల కోసమే పనిచేశాడని అన్నారు. నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించాడని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పీడిత ప్రజల కొరకు ఎల్లప్పుడు జనం దగ్గరే ఉంటూ వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం పోరాటాలు చేశారని అన్నారు. ఈ సంతాప సభలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతారావు, వనమా రాఘవేంద్ర రావు, కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జేబీ. శౌరి, సొసైటీ డైరెక్టర్ మండే వీర హనుమంతరావు, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, ఏజే.రమేష్, వీర్ల రమేష్, కొండపల్లి పవన్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, గొర్రెల మేకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉడుత రవీందర్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి, విజయ బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు....

**మఠంపల్లి, జనవరి 26,తరంగాలు**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో అల్లిపురం ఎం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండాను గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి గణేష్ ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు నరేందర్,పొట్టేపంగు అశోక్,అధికార ప్రతినిధి చిన్నపంగు రాము,వర్కింగ్ ప్రెసిడెంట్ నూకపంగు సుధాకర్, ప్రధాన కార్యదర్శి పాతకోటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి చిన్నపంగు నాగయ్య, సహాయ కార్యదర్శి ఇరుగు వినోద్, సాంస్కృతిక కార్యదర్శి చిన్నపంగు లాజర్,ప్రచార కార్యదర్శి బుర్ర శాంతి కుమార్, కార్యవర్గ సభ్యులు కడెం కనకయ్య, కొత్తపల్లి ప్రశాంత్, అమరారపు నరేష్, ఇరుగు సన్నీ, బుర్ర రాంబాబు, మేదర చింటు మరియు గ్రామ పెద్దలు,



అధికారులు,గౌరవ సలహాదారులు, యూత్ సభ్యులు, మహిళలు, పిల్లలు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.

## లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డికి ప్రశంస పత్రం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 26(తరంగాలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో వివిధ శాఖల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలందిస్తున్న పలువురు అధికారులను ఉద్యోగులని ప్రభుత్వం గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఉన్న ప్రగతి మైదానంలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఉద్యోగులకు వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రశంస పత్రాలు అందించి అభినందించడం జరిగింది. కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ సేవ పత్రాలు అందుకున్న వారందరికీ ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నల్లబెల్లి,జనవరి 26, తరంగాలు :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అదితిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందనీ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి స్ఫూర్తి అంబేద్కర్ రాజ్యాంగం అని అన్నారు.సమాజంలోని అన్నివర్గాల ప్రజల కోసం కులాలకు,మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని అందించిన మహానుబావుడు అంబేద్కర్ అని,వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి,జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ,మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి,పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీ,మాజీ ఎంపీపీ లు, దళిత సంఘాల నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి ర్ స్ పార్టీ క్లస్టర్ బాధ్యులు ,మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీర నారి మణుల కార్యాలయంలో జెండా వందనం



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 26(తరంగాలు)**

ఖమ్మం : వీరనారి మణుల ఆశయ సాధన సమితి కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ ప్రసూతి వైద్యులు స్వర్ణ కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వర్ణకుమారి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల కారణంగా లభించిన దేశ స్వాతంత్రం,రాజ్యాంగం అమలులో వచ్చిన రోజును పురస్కరించుకొని జరుపుకునే వేడుకలు మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి,గౌరవ అధ్యక్షురాలు షేక్.నజీమా,నాయకులు జ్యోతి,లక్ష్మి, త్రివేణి, భవాని,చందు,కవిత,జాన్ బీ,వివిధ సంఘాల నాయకులు పెద్దపా క నాగభూషణం,రిటైర్డ్ సీఐ పుల్లూరు నాగయ్య,అఖిల్, శ్రీనివాస్, వెంకటనారాయణ, రమేష్,వీరన్న, ప్రకాష్,పగిడిపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు ఘనంగా పాలాభిషేకం...



**హుజూర్ నగర్, జనవరి26,తరంగాలు**
30 సంవత్సరాల సుదీర్ఘ ప్రజా పోరాటంలో ఎన్నో విజయాలు సొంతము చేసుకున్న మందకృష్ణ మాదిగను కేంద్ర ప్రభుత్వం గుర్తించి 76వ గణతంత్ర దినోత్సవం రోజున పద్మశ్రీ అవార్డు ప్రకటించినది ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో మండల అధ్యక్షులు మేరేగ మట్టపల్లి మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ ఎం జె ఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూమందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మభూషణ్ అవార్డు ఇవ్వటం హర్షించదగ్గ విషయమని, ఒక్క మాదిగ జాతికే కాకుండాదేశ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు మంద కృష్ణ అన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎం జె ఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ మాదిగ, కళాకారుల మండల నందిగామ గోపి మాదిగ,మండల అధికార ప్రతినిధివిజయ్ మాదిగ,మండల సహాయకార్యదర్శి విజయ్ కుమార్,మండల నాయకుడు తెల్ల విజయ్ మాదిగ,రెడపంగు రాము కస్తాల రవీందర్ శశి,యాకూబ్,లక్కీ,వంశీ, గోపి మోజెస్ తిమోతి నవీన్ మనోజ్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్య ముందంజ



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 26,(తరంగాలు):**
సమాజిక సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులు ఎప్పుడుముందుంటారనిఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులుడాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం హాలులో ఆర్యవైశ్య సంఘం మండల శాఖ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులైనప్రమోద్ కుమార్ మాట్లాడుచూ జిల్లాలోని జఫర్గడ్ ,పాలకుర్తి,నర్మెట్ట మండల శాఖల నూతన కార్యవర్గాలు ఎన్నికైనట్లు వివరించారు. ఆర్యవైశ్యులు రాజకీయాలలో ఎదిగినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు అంచూరి యుగందర్ ,కార్యదర్శి దాంశెట్టి సోమన్న,కోశాధికారి ఇమ్మడి అశోక్ , ఉపాధ్యక్షులుగా అంచురి శ్రీనివాస్,రేవూరి రమేష్ , దొడ్డ రమేష్ , బజ్జూరి,సంతోష్ ,బజ్జూరి సుధీర్ , సహాయ కార్యదర్శులుగా బెలిదె హరిశంకర్ , ఇమ్మడి అనీల్ కుమార్ , బోనగిరి నాగరాజు , సలహాదారులుగా చిట్టిమళ్ళ కృష్ణమూర్తి, గందె సీతారాములు,పాలకుర్తి రాజన్న, రేవూరి రమేష్ ,మండల మహిళా సంఘం అధ్యక్షురాలిగా అంచూరి కమల,కార్యదర్శిగా దొడ్డ శ్రావ్య,కోశాధికారిగా దొడ్డ ఉమారాణి ప్రమాణ స్వీకారం చేసారు.కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు రేవూరి రమేష్ ,బోనగిరిశ్రవణ్ కుమార్ ,గన్నునర్సింహులు,జొన్నల రాజేశ్వర్ ,బెజగం బిక్షపతి,గందె సోమన్న, సరాబు ఆంజనేయులు, పడకంటి రవీందర్ ,చారగొండ ప్రసాద్ ,వేణుగోపాల్ ,సోమేశ్వర్ , ఎన్సోమయ్య,బి.రంగయ్య,గజ్జి.సంతోష్ కుమార్, మంజూనాద్ లిరిల్ కుమార్ , రాములు,పడకంటి వరూధుని,గంగిశెట్టి అనూజ, తమ్మి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను సాధిద్దాం

**సామాజిక కార్యకర్త కొత్తపల్లి సైదులు**




**మిర్యాలగూడ ఆర్సీ, 26జనవరి, తరంగాలు :**
ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎంతో ఉందని, భారత రాజ్యాంగాన్ని మనకు మనం సమర్పించుకొని, దానిని ఆదర్శంగా చేసుకొని పరిపాలన చేసుకోవడానికి ముందుకు వెళ్లిన రోజే ఈ గణతంత్ర దినోత్సవం అని సామాజిక కార్యకర్త ,వేద న్యూస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తపల్లి సైదులు అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం గా స్వేచ్ఛ వాయువులు మన భారతావని పీల్చుకుంటుందని, వారి ఆశయాలకు అనుగుణంగా మనందరం నడుచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అఖిల్, సాయి ఉన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం ఇక యుద్ధమే








-ఇంటి స్థలాల కోసం ఖమ్మంలో జర్నలిస్టుల అక్రందన
-గణతంత్ర దినోత్సవం రోజు అంబేద్కర్ కు మొర
-ఇంటి స్థలాలను సాధించేంత వరకు దశల వారిగా ఆందోళన
-రాష్ట్ర టియుడబ్ల్యుజె (ఐజెయు)రాష్ట్ర కార్యదర్శి కె.రాంనారాయణ
-ఏకత్రాటిపైకి వచ్చిన ఖమ్మం జర్నలిస్టు సమాజం
-జర్నలిస్టులకు న్యాయం చేస్తామని మాట ఇచ్చిన డిప్యూటీ సీఎం బట్టి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 26(తరంగాలు)**
ఖమ్మం : నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం గణతంత్ర దినోత్సవం రోజు జర్నలిస్టుల లోకం కదలివచ్చింది.దశాబ్దాల కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జివో ను అమలు చేయాలని కోరుతూ ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కదిలివచ్చిన జర్నలిస్టులు ముక్తకంఠంతో రాజ్యంగ పితామహుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్నారు.ఖమ్మం నగరంలో జెడ్పి సెంటర్ లోని సంఘ సంస్కర్త,దేశ ప్రజలకు స్వేచ్ఛ వాక్ స్వతంత్రాన్ని ఇచ్చిన స్పూర్తి దాత మహానీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఇళ్ళ స్థలాలు రాకుండా అడ్డుపడుతున్న అద్రశ్యశక్తిపై జర్నలిస్టులంతా అక్రందన వ్యక్తం చేశారు. దేశానికి రాజ్యంగం అధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోని 76 వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా ఆదివారం జర్నలిస్టులంతా తమ న్యాయమైన హక్కు ను కల్పించాలని అంబేద్కరుడిని వేడుకున్నారు.గడిచిన దశబ్ధకాలంలో జర్నలిస్టుల నోటికాడికి వచ్చిన ముద్దను లాక్కుంటున్నారని,మళ్ళీ ఈసారికూడా అదే పరిస్థితి ఏర్పడిందన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఖమ్మం జిల్లాలోనే జర్నలిస్టుల హౌజింగ్ సోసైటికి ప్రభుత్వం 23.3 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, మార్కేట్ విలువ ప్రకారం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనే అనుమతి పత్రాన్ని కూడా జారీ చేసిన తరువాత ఈ పక్రియను అర్ధాంతరంగా నిలిపివేయడం జర్నలిస్టుల ఇరవై ఏళ్ళ ఆశలపై నీళ్ళు చల్లినట్లయ్యిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు ఒక త్రాటిపైకి వచ్చి, ఇళ్ళ స్థలాల సోసైటీని ప్రక్షాళన చేసుకొని ఐక్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇంటి పట్టాలు చేతికి వచ్చే సమయంలో రాష్టాన్ని సాకుగా చూపి మా కడుపుకోట్టడం తగదన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర క్యాబినేట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్నారని మా ఆవేదనను ,అక్రందనను అర్ధం చేసుకొని ఖమ్మం జిల్లా నుంచే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టాలని వారు విన్నవించుకున్నారు. జర్నలిస్టులకు,తెలంగాణ ఉద్యమ కారులకు ఇళ్ళ స్థలాను అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో చేర్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఇళ్ల స్థలాల కోసం ఇక ఉద్యమమే: రాంనారాయణ ఖమ్మం లో ఇళ్ళ స్థలాల కోసం దశలవారిగా ఆందోళనకు జర్నలిస్టులంతా సిద్దంగా ఉండాలని టియుడబ్ల్యుజ (ఐజెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పిలుపునిచ్చారు. జెడ్పి సెంటర్ వద్ద జరిగిన జర్నలిస్టుల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిస్తూ ఈరోజు నుంచే ఉద్యమకార్యచరణ ప్రారంభం అయ్యిందని ఇది ఆరంభమేనని అవసరం అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి అక్కడే దిగ్బంధనం చేస్తామన్నారు.గత ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆశ చూపాయని ,గత ప్రభుత్వంలో ఏకంగా జీవో జారీ చేసి స్థలాన్ని కూడా కేటాయించిందని దానిని అమలు చేయడంలో మాత్రం ఎందకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించారని,ఇటివలనే మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లోని జర్నలిస్టులకు కూడా ఇళ్ధ స్థలాలను ఇప్పించారని ,హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జర్నలిస్టులకుఇళ్ళ స్థలాలను ఇప్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఖమ్మం జర్నలిస్టుల హౌజింగ్ సోసైటికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని ఇతర జిల్లాలో ఎక్కడ స్థలాన్ని కేటాయించిన దాఖలాలు లేవన్నారు. స్థల కేటాయింపు తోపాటు ప్రభుత్వ అమోదం ఉన్నందున తక్షణమే ఇళ్ధ స్థలాలను పంపిణి చేసేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చోరవ తీసుకొని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కేవిధంగా క్రషి చేయాలని కోరారు.జర్నలిస్టులంతా ఒకే త్రాటిపైకి వచ్చారని ఇందులో ఏమాత్రం అనుమానం లేదన్నారు .జర్నలిస్టులో ఎవ్వరైనా ఈ పక్రియను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే మాత్రం వారికి భడిత పూజ తప్పదన్నారు. టియుడబ్ల్యు జె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆధినారాయణ మాట్లాడ్తూ...ఖమ్మం జర్నలిస్టులకు గత ప్రభుత్వం 23 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేసిందని, అటువంటి జీవో అమలు చేయవలసిన పాలకులు నేడు విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి అందినట్లే అంది అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని, గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ, సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వెళ్లి బుచ్చారు. అంతా రేడి అయిందనుకున్న తరుణంలో అద్రశ్య శక్తి అడ్డుకుందని సమాచారం ఉందని సమాజసేవ కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పట్ల సానకులంగా వ్యవహరించాలని కోరారు నేడు అంబేద్కర్ కు ఇచ్చే వినతి పత్రం తో మొదలయ్యే జర్నలిస్టుల ఆందోళన మరింత ఉధృతం చేస్తామని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేవరకు ఈ పోరాటం కొనసాగిస్తామన్నారు.స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వం క్యాబినెట్ తీర్మాణం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పక్షాన ఇళ్లస్థలాలు ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న తీరు బాధాకరమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని, ముగ్గరు మంత్రులు ఉన్నా ఖమ్మంలో మాత్రం జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇళ్ల స్థలాలు సొసైటీకి భూమి కేటాయిస్తామని కలెక్టర్ మెమో తయారు చేసి సోసైటికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నతరుణంలో అర్ధాంతరంగా ఆపివేసి రాష్ట్రాన్ని సాకుగా చూపించి ఖమ్మం జర్నలిస్టులకు నష్టం నష్టం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే తమ గోడును రిపబ్లిక్ డే రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినితపత్రవిచ్చి తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రజాప్రతినిధులకు అధికారులకు కనువిప్పు కలిగించేలా చూడాలని వేడుకున్నామన్నారు. తమ సమస్య పరిష్కారం కాకపోతే దశల వారిగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావ్ మాట్లాడ్తూ ప్రజాస్వామ్యానికి నాలుగు స్థంభాల్లో మూడు స్థంభాల ప్రతినిధులు ప్రభుత్వ వేతనాలు చెల్లిస్తుండగా,నాలుగో స్థంభమైన ఫోర్త్ ఎస్టేట్ సమాజసేవ కోసం గౌరవ వేతనాలతో చాలి చాలనీ జీవితాలను గడుపుతున్నారని,మాకు ఉన్న హక్కు కోసం గణతంత్ర దినోత్సవం నాడు అంబేదర్క్ కు మొర పెట్టుకున్నామని నేటి పాలకులు తమ మొరను అలకించి తమ ఇళ్ళ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు నాయకులు మాటేటి వేణుగోపాల్,మైస పాపారావు, గుద్దేటి రమేష్, మైనోద్దిన్,మామిడాల భూపాల్ రావు, తాళ్ళూరి మురళీ క్రష్ణ, సాక్షిమహేందర్, టివి9నారాయణ,జనతా శివ, జనార్ధన చారి, నామ పురుషోత్తం,కళ్యాణ్,పసుపులేటి సత్యనారాయణ, ఉషోదయం శ్రీనివాస్, వేణుగోపాల్ ,మేడి రమేశ్ టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా కార్యదర్శి చిర్రారవి,జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి రజీనికాంత్, రమేశ్ బాబు, రాంబాబు,జగదీశ్,జానీ,రాఘవ,చక్రి స్థంభాద్రి హౌజింగ్ సోసైటి కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,కోశాధికారి వై సాంబశివరావు టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రవి,టౌన్ రిపోర్టర్లు రాంబాబు హరీశ్,మోహన్,నాగేశ్వర్ రావు,తిరుపతి,సాయి డెస్క్ జర్నలిస్టుల నుంచి ప్రసాద్ రావు, నారాయణరావు, మహిళా జర్నలిస్టులు మధులత,ఈశ్వరీ రోజా,వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అలస్యం అప్పారావు, నాగరాజు తో పాటు, సుధాకర్, విజయ్, వినయ్, రాజు,రఘునాధపాలేం,ఖమ్మం అర్బన్ మండలాల పాత్రికేయులు కూడాభారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంతోపాటు రాష్ట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

# ఘనంగా గణతంత్ర

**-అలరించిన విద్యార్థుల నృత్యాలు**

**కేసముద్రం,జనవరి 26, (తరంగాలు)**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో యాకాంతం గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవానికి మరియు




గణతంత్ర దినోత్సవానికి గల తేదాను విద్యార్థులకు చాలా విపులంగా వివరించారు. డాక్టర్ బి.ఆర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు . అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చాలా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన స్వాతంత్ర పోరాట ఘట్టాన్ని నృత్య రూపంలో చేయడం ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీద నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారంతో సింగరేణి అభివృద్ధి






**-సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 26 (తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహకారంతో సింగరేణి అభివృద్ధిలో దూసుకుపోతుందని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం అన్నారు. ఆదివారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్ అండ్ పి సి సిబ్బంది స్పోర్ట్స్ కలర్ పార్టీ వేదిక వద్దకు తీసుకొని రాగా జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం చైర్మన్ బలరాం మాట్లాడుతూ సింగరేణి ప్రగతిని వివరించారు.కంపెనీ అన్ని రంగాలలో ముందుందని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ కంపెనీ లాభాల బాటలో పయనించే




విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (ఈ అండ్ఎం) అండ్ ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్స్ సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఎగరవేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్యఅతిధులుగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, విశిష్ఠ అతిధులుగా డైరక్టం (ఈఅండ్ఎం) అండ్ ఆపరేషన్స్




డి.సత్యనారాయణరావు, డైరక్టర్(పి అండ్ పి) అండ్ పా జి.వేంకటేశ్వర రెడ్డి, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్టీయూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్ అండ్ పిసి సిబ్బంది, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు కళాశాల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు సమర్థవంతంగా కృషి






**-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**-కొత్తగూడెం ప్రగతి మైదానంలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 26 (తరంగాలు):**
నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతి పై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ ఇంటి వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు అహూతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలందించిన పలువురికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.





**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు..మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో 26 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ హాజరయ్యారు. వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు.ఈ వేడుకల్లో మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు..
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ ప్రసంగిస్తూ.. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని ప్రస్తావించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, గణతంత్ర వ్యవస్థ ద్వారా మన దేశం సాధించిన ప్రగతిని వివరిస్తూ, మన సాంస్కృతిక విలువలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తన బాధ్యతలను గుర్తించుకుని దేశ నిర్మాణంలో భాగస్వామి కావాలని కోరారు.స్వాతంత్ర్యం మరియు ప్రజాస్వామ్య ప్రభావం భారత గణతంత్ర దినోత్సవం మనకు స్వతంత్ర భారత దేశపు గొప్పతనాన్ని గుర్తు చేస్తుందని, దేశం అన్ని రంగాలలో విజయాలను సాధించిందని అన్నారు.వికాసం పట్ల దృష్టి మహబూబాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కేసముద్రం,జనవరి 26, (తరంగాలు)**
కేసముద్రం మండల బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పార్టీ శ్రేణులకు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్,సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్, ఆగి బానోత్ వెంకన్న, తార సింగ్, బుర్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భవన కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం




**నల్గొండ ఆర్సి,26జనవరి, తరంగాలు:**
భవన నిర్మాణ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సోలిపురం శంభు రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో పనిచేసే ప్రతి కార్మికుడు,ప్రతి కార్మికురాలు సంఘం యొక్క సభ్యత్వం తో పాటు లేబర్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్న సంఘంలో ఫిర్యాదు చేసిన వెంటనే సంఘం మీ యొక్క ఫిర్యాదు పై వెంటనే స్పందిస్తుందన్నారు. సభ్యత్వం తీసుకున్న సభ్యులకు పని వద్ద గాయపడిన కార్మికుడికి 5000 రూపాయలు తక్షణ సహాయం చేస్తుందని,ప్రమాదవశాత్తు మరణిస్తే 10,000 రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నల్లగొండ పట్టణంలో వలస కార్మికులుగా వచ్చినవారు పెద్ద పెద్ద కాంట్రాక్టులు గా మారి ఇక్కడ పనిచేసే కార్మికులకు పని లేకుండా పోయింది ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు కార్మికులకు కూలి రేట్లు పెరిగిన స్లాబ్ రేట్లు పెరిగాక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి విషయాలను సంఘం యొక్క సభ్యులు అందరూ కలిసి పరిష్కరించుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి నల్లగొండ పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సోలిపురం శంభూరెడ్డి,ఉపాధ్యక్షులు పోతిపాక సహదేవ,కోశాధికారి ఎస్కే గౌస్,ప్రధాన కార్యదర్శి బొజ్జ నాగరాజు, కార్యదర్శి పెరిక నరసింహ,సహాయ కార్యదర్శి కొమ్మనబోయిన మల్లయ్య,ప్రధాన సలహాదారులు యాదయ్య, సలహాదారులు గాదెపాక వీరయ్య,వజ్జా లింగయ్య, మరియు సంఘం సభ్య లు ఖలీల్ జానీ, కొండ రాములు, రాజు, మహేష్,కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ ఆర్సీ, 26జనవరి, తరంగాలు :**
మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డ్ సుభాస్ చంద్ర బోస్ విగ్రహం వద్ద మాజీ వార్డ్ కౌన్సిలర్ కోమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను పెద్దపీట వేస్తూ,స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం 2 సంవత్సరాల, 11 నెలల,18 రోజులు అని,ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి సంవత్సరం ఆ రోజును గణతంత్ర దినంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల. జంగయ్య, గూడపూరి శ్రీనివాస్, పాల్వాయి గిరి, దైద. శ్రీనివాస్, చిన్నపంగు. శ్రావణ్, ఉర. రామకృష్ణ, దైద. కిరణ్, మంద. శ్రీనివాస్, కృష్ణ, దైద. క్రాంతి, అవిరేండ్ల. సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం



కేసముద్రం, జనవరి 26, (తరంగాలు)
జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పరపల్లి పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి వ్యాసరచన,ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంద బాలయ్య తిరుపతమ్మల జ్ఞాపకార్థం దాత మందవిక్రమ్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంపత్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగయ్య, దురేష్, మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న, సీనియర్ నాయకులు తండా రామయ్య,తండా వెంకటేశ్వర్లు,నలగుర్తి ఉప్పలయ్య,బైరి రాజు,పబ్బతి సారంగం,మహీబూబ్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన అల్లంనాగేశ్వర్ రావు



కేసముద్రం,జనవరి 26, (తరంగాలు)
కేసముద్రం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ నందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేసముద్రం మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దస్రు నాయక్,మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ అయూబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి, మైనార్టీ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,దామరకొండ ప్రవీణ్,పోలేపాక నాగరాజు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,కనుకుల రాంబాబు,తరాల సుధాకర్, ఎలేందర్,సుందర్ వెంకన్న, బన్నిశెట్టి వెంకటేష్,బదవత్ సుమన్,రషీద్ ఖాన్,నయీం, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్, అరుణ్,అభి,మామిడిచెట్టు మల్లయ్య,బాల, మద రమేష్,ఉప్పునూతల శ్రీను, ఎండీ అలీం, గొట్టం రమేష్,తోట సుధాకర్, ఎండీ నోరోదిన్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దబ్బెట విజయేందర్ జ్ఞాపకార్థం క్రీడా పోటీలు

**-తమ్ముడి జ్ఞాపకార్థం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా పోటీలకు రూ.18వేలు అందజేసిన పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు**





చెన్నారావుపేట,జనవరి26, తరంగాలు:
చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రటరీల జిల్లా అధ్యక్షుడు, ఉప్పరపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి దబ్బెట కృష్ణంరాజు ,వారి తమ్ముడు దబ్బెట విజయేందర్ జ్ఞాపకార్థం పీడా పోటీలకు రూ.18వేలు ఆర్థిక సాయం అందజేశారు.పంచాయతీ సెక్రటరీల జిల్లా అధ్యక్షుడు, ఉప్పరపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి దబ్బెట కృష్ణంరాజు తమ్ముడు దబ్బెట విజయేందర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.తమ్ముడి జ్ఞాపకార్థం 18000 రూపాయలు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీల నిర్వహణ కోసం అందజేశారు.పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో ఉప్పరపల్లి గ్రామ పంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్స్ తో వారి తమ్ముడి జ్ఞాపకార్థంతో బహుమతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణంరాజు దాతృత్వాన్ని హెచ్ఎం తేజావతజయ,ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రశంసించారు.

# అర్హులైన పేదవాడికి సంక్షేమాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం





**-సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి**
**-పదేళ్లలో రేషన్ కార్డు,పక్క గృహాల కోసం పడిగాపులు**
**-లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**
**-మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**



కేసముద్రం, జనవరి 26, (తరంగాలు)
దేశం గర్వించే రోజున రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు అయిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక విషయమని ఇలాంటి మంచి కార్యక్రమం దేశంలో మరెక్కడ జరగలేదని తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి అన్నారు.76వ గణతంత్ర దినోత్సవం రోజున మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం గాంధీనగర్ గ్రామంలో మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అర్హత పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీ బలరాం నాయక్ మరియు ఎమ్మెల్యే మురళి నాయక్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గణతంత్ర రాజ్యాంగ అవతరించి 75 వసంతాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలో అడుగుపెడుతున్న క్రమంలో రాష్ట్రంలో ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు.ఏ ఉద్యమ ఆకాంక్షకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించిందో ప్రజా పాలనలో మనం కోరుకున్న తెలంగాణ సహకారమవుతుందని తెలిపారు. పల్లెల్లో, గ్రామాల్లో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగుతుందని అన్నారు.ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కావాలని ఓటు వేశారని, గడిచిన సంవత్సరంలో వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి పథకం, రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన,ఆరోగ్యశ్రీ వంటి పథకాలను విజయవంతంగా నడుపుతోందని తెలిపారు.గత ప్రభుత్వంలో గ్రామసభలు సరిగా నిర్వహించిన దాఖలాలు లేవని ప్రజాపాలనలో ప్రతి నిర్ణయంలో ప్రజలను భాగస్వాములను చేయడానికి గ్రామసభలు నిర్వహించడం జరిగిందని అన్నారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో నిజమైన లబ్ధిదారులకు గ్రామ సభల్లో ఎలాంటి లబ్ధి చేకూరలేదని అన్నారు. కానీ నేడు నిజమైన లబ్ధిదారి కి ప్రభుత్వ సంక్షేమాలు అందడానికి గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గతంలో రాళ్లకు ,బోళ్లకు రైతుబంధు పేరుతో డబ్బులను దుబారా చేశారని, కానీ నేడు రైతు భరోసా ద్వారా నిజమైన రైతుకు పంట పెట్టుబడి సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడికి రైతు భరోసా పథకం వర్తిస్తుందని అన్నారు.గత 10 ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో అట్టి దరఖాస్తులు గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయని దుయ్యబట్టారు. ఈ ప్రజా పాలనలో ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాలకు తావు లేదని క్యాబినెట్ సమావేశాలతోనే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం వాగ్దానాలను నెరవేరుస్తూ వస్తుందని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ రామ్నాథ్ కేకన్, డిఆర్డిఏ పిడి కేసముద్రం స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ రావు ,ఆర్డీవో కృష్ణవేణి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎమ్మార్వో దామోదర్, ఎంపీడీవో జే.క్రాంతి, ఏవో వెంకన్న, గాంధీపురం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నరేందర్, ఆర్టిఏ డైరెక్టర్ రావుల మురళి, జిపి కార్యదర్శి మధు నాయుడు, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు దయాకర్,బండారు వెంకన్న చింతకుంట్ల వెంకన్న, అయూబ్ ఖాన్, చిలువేరు సమ్మయ్య గౌడ్, దామర కొండ ప్రవీణ్, నరేటి కొమురయ్య, రామచంద్రనాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడుతున్న మూడు రంగుల జెండా







**-ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**
**- మండల వ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణలు..**



కేసముద్రం, జనవరి 26, (తరంగాలు)
మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఘనంగా జాతీయ జెండాలను ఆవిష్కరణలు చేశారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తాల్లూరి దామోదర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ ఉదయశ్రీ, పోలీస్ స్టేషన్లో ఎస్సై మురళీధర్ రాజ్,వ్యవసాయ మార్కెట్ లో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి , వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఏవో వెంకన్న, మండల సాధికారత ఐకెపి భవనం ఎదుట ఏపిఎం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణలు గావించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రంగుల జెండా ఒక్కో రంగు ఒక్కొక్క విషయాన్ని తెలియజేస్తుందని కాషాయపు రంగు దేశ ప్రతిష్టకు ధైర్యాన్ని ప్రతీకగా నిలిచే మధ్యలో ఉండే తెలుపు రంగు శాంతిని చూపిస్తుందని ఆకుపచ్చ రంగు దేశ ప్రగతికి సూచనలు ఇస్తుందని అశోక చక్రం ధర్మాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఆంగ్లేయుల అరాచక పాలన అంతమంచి భావి భారత పౌరులకు విముక్తి కలిగించడం కోసం చేపట్టిన స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఈ గణతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమండల స్థాయి అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది , తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది , వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవం

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్**



**ఆలేరు ఆర్సీ, జనవరి 26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భువనగిరి పట్టణ 23వ వార్డులో అరుంధతి యూత్ అసోసియేషన్ వద్ద మరియు బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రగతి పదంలో దూసుకెళ్తూ భారతదేశం నేడు విశ్వ గురువుగా అవతరించడం భారతీయులుగా మన అందరికీ గర్వకారణం అని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి మువ్వన్నెల జెండాకు సగర్వంగా దేశ ప్రజలందరూ సలాం కొడుతూ వీధివీధిన గల్లి గల్లిన ఆదివారం రోజు జాతీయ జెండాలను ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం అని ప్రపంచ దేశ ప్రతినిధులు మన దేశ రాజ్యాంగాన్ని పరిగణలోకి తీసుకొని అట్టి దేశ రాజ్యాంగాలను రచించుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 రూపాయలకే వంటింటి గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచి పేద రోగులకు ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం అందించడం ముఖ్యంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, 10 సంవత్సరాలుగా నూతన వివాహాలు చేసుకున్న దంపతులకు రేషన్ కార్డు లేని వాళ్ళందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం రైతు భరోసా పథకం ఈ నాలుగు పథకాలను ఈరోజు ప్రారంభించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పచ్చులకట్ట సోమేశ్వర ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రవి వర్ధన్ కర్నాల సుదర్శన్ గోపి బాబు బర్రె నరేందర్ కొండమడుగు రాము దర్గాయి నరేష్ కర్నాల రమేష్ భూషపాక పోచయ్య యాదగిరి సుధాకర్ నరేష్ భరత్ నవీన్ రాజు మధు కిరణ్ తరుణ్ దినేష్ బాబు విజయ్ శివ అరుణ స్వరూప విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తిమ్మాపూరం గ్రామంలో ప్రజా పాలన - పథకాల ప్రారంభోత్సవం

**-ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**ఆలేరు ఆర్సీ, జనవరి 26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో ఆదివారం రోజు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన(1) రైతు భరోసా(2) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా(3) రేషన్ కార్డ్స్(4)ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించినారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించాలనేదే ప్రజాపాలన లక్ష్యం.పట్టుదల, చిత్తశుద్ధితో మా ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని మా లక్ష్యం. కానీ ప్రతిపక్షాలు విష ప్రచారం చేస్తూ ప్రజల్ని తప్పుతో పట్టిస్తున్నాయి. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. వ్యవసాయానికి యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వాలని, భూమిలేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం. అర్హులైన ప్రతి వారికి సంక్షేమ పథకాలు అందుతాయి ఎవరు నిరాశ చెందవద్దు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.గ్రామ సభలు పెట్టిందే చర్చ చేయడానికి దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుతోవ పట్టించి రాద్ధాంతం చేస్తున్నాయి. నిజమైన లబ్ధిదారులు లిస్టులో పేరు రాకపోవడం వల్ల నిరాశ చెందొద్దు దానికి అధికారులు సరిచేసి మీకు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటారు.గోదావరి జలాలను అడ్డగూడుర్ మండలం వరకు అందిస్తున్నాము అని అన్నారు. బునాదిగాని కాల్వను త్వరలో పనులు ప్రారంభించి సాగునీటిని అందిస్తామని అన్నారు. ఇరిగేషన్ అధికారులు ఆలేరు నియోజకవర్గంలో గోదావరి నీరు పారుదలకు వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపిడిఓ రాములు నాయక్,తహశీల్దార్ రవికుమార్, ఎంపిఓ లోకేశ్వర్ రెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈఈ సునీల్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారిణి అరుణ, డిప్యూటీ తహశీల్దార్ సైఫోద్దీన్, ఏపీఓ రమేష్ గౌడ్,ఎస్సై కృష్ణయ్య, ఎఈఓ మనీషా,టిఏలు శ్రీశైలం గౌడ్, మల్లేష్ యాదవ్, యాదిరెడ్డి, నిర్మల,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు, మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్, తాజామాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వివిధ శ్రేణుల కాంగ్రెసు పార్టీ నాయకులు, పథకాల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, పోలీసు సిబ్బంది వారివారి విధులను ఉన్నతంగా నిర్వహించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన...జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..**

**-జిల్లా ప్రగతి వివరాల నివేదికను వివరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ...**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో 26 (తరంగాలు)** పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, , ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా లోని ఎన్టీఆర్ స్టేడియం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు వేడుకలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, ఎస్పీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ , ఎస్పీ, ఎంపీ బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పీ అందజేసి అభినందనలు తెలియజేశారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండా ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎగురవేసారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, స్వాతంత్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలిస్ అవార్డు అందుకున్న చెన్నారావుపేట ఎ.ఎస్.ఐ. లక్షణమూర్తి



**చెన్నారావుపేట,జనవరి 26,తరంగాలు:** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా చెన్నారావుపేట ఎ.ఎస్.ఐ. పని లక్షణమూర్తి ఉత్తమ పోలిస్ అవార్డు అందుకున్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెన్నారావుపేట పోలిస్ స్టేషన్ లో ఎ.ఎస్.ఐ.గా పని చేస్తున్న లక్షణమూర్తి సేవలను గుర్తించి ఆయనకు కలేక్టర్ సత్యశారద దేవీ చేతుల మీదుగా ఉత్తమ పోలిస్ పూరస్కార అవార్డు ను అందించారు.ఈ అవార్డు అందుకున్న ఎ.ఎస్.ఐ. లక్షణమూర్తిని చెన్నారావుపేట మండల ప్రజలు,ప్రజాప్రతినిధులు అభినందించారు.

## ప్రజాసేవకు పద్మశ్రీ అందుకున్న మంద కృష్ణ మాదిగ



**ఆలేరు ఆర్సీ, జనవరి 26(తరంగాలు):** ప్రజాసేవకు పద్మశ్రీ అవార్డు దక్కింది.నలభై ఏళ్ల ప్రజా జీవితం. ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత.ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త. వికలాంగుల పెన్షన్ల ప్రదాత. వృద్దులు, వితంతువుల బతుకులకు దిక్కై తెలంగాణ అమరుల కుటుంబాల భరోసై తెల్ల రేషన్ కార్డుదారులకు అన్నం మెతుకై ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మంద కృష్ణ మాదిగ. ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు. ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు. ఇది మాదిగలకు , అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టం అని యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పర్వతగిరి, జనవరి 26 (తరంగాలు):** మండలంలోని వివిధ గ్రామాలలో మరియు మండల కేంద్రంలో ఆదివారం గణతంత్ర వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, వివిధ విద్యాసంస్థలలో ప్రభుత్వ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక విస్డం పాఠశాల లో రిపబ్లిక్ వేడుకలను తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించుకున్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో వివిధ రకాలైన సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి, వివిధ రకాలైన ఆట పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యం.. భారతదేశం ఏ విధంగా స్వాతంత్రాన్ని సంపాదించుకుని, ప్రజాస్వామ్య దేశంగా మారింది, భారతదేశ అభివృద్ధిలో పాల్గొన్న మహానుభావుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు

## వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమ అవార్డులు.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 26 (తరంగాలు)**

పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం జరిగిన 76వ రిపబ్లిక్ డే సందర్భంగా వైద్య మరియు ఆరోగ్య శాఖ లో పనిచేసే నలుగురు సిబ్బందికి ఉత్తమ అవార్డులు ఇవ్వడం జరిగింది వారిలో డాక్టర్ శ్రవణ్,డాక్టర్ నందనాదేవి,ఎంఎల్ హెచ్పి రాజేశ్వరి, ఆశ జ్యోతి, కి ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, కలెక్టర్ ఆదిత్య కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) లెనిన్ వత్సల్ టోప్పో మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగినది.

## జమండ్లపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 26 (తరంగాలు)**

జమండ్లపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రెండవ వార్డు, మూడవ వార్డు కౌన్సిలర్ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వీడ్కోలు సమావేశంలో రెండో వార్డు కౌన్సిలర్ బండి ఇందిరా వెంకన్న గౌడ్, మరియు మూడో వార్డు కౌన్సిలర్ అంబాల జోష్ణ శివకుమార్ కు సన్మానం చేసి వీడ్కోలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిల్ల పీరయ్య, కత్తుల రేణుక యాకూబ్ పాషా బిక్షపతి.అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబాల కృష్ణయ్య బండి వెంకన్న గౌడ్ అంబాల గోవర్ధన్.శనగరపు కుమార్. అంబాల కుమార్.మార్గాన్ని సురేష్.బందేల వెంకన్న. అంబాల నరసింహారావు. అంబాల రాజయ్య.అంబాల సాయికుమార్.తాళ్లపల్లి పృథ్వీరాజ్ అంబాల రాజకుమార్ బత్తుల కుమారస్వామి రావుల యాకయ్య డాక్టర్ అంబాల సిద్ధార్థ పోలపాంగు రాధాకృష్ణ అంబాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 31వ డివిజన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మామిండ్ల రాజు**



**హన్మకొండ ప్రతినిధి జనవరి 26 (తరంగాలు)**

ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి,జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ 31వ డివిజన్ లో పలు కాలనీ పెద్దల పలు యూత్ సభ్యుల మహిళ సభ్యుల ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన స్థానిక 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ 31వ డివిజన్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, 76వ గణతంత్ర భారతంలో వెల్లివిరుస్తోందని,రాజ్యాంగ స్ఫూర్తి,మువ్వన్నెల జెండాకి సగర్వంగా సలాం చేస్తోంది అఖండ భరతజాతి,భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధైర్యంగా ముందుకు సాగాలని,భిన్నత్వంలో ఏకత్వం మన బలం,భారతీయతే మన నినాదం,అదే మన భారతదేశం గొప్పదనం,రాజ్యాంగం అమలులోనికి వచ్చి గణతంత్ర,అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మారిందన్నారు,స్వేచ్ఛాయుత భారతంలో అభివృద్ధి అన్ని వర్గాలకు చేరువ కావాలని రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేలా ప్రజలందరూ బాధ్యత తీసుకోవాలని,రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ దానికి అనుగుణంగా ప్రజలందరూ నడుచుకోవాలని అలాగే నిజమైన సమైఖ్య స్ఫూర్తి పరిణవిల్లెలా భారత ప్రజాస్వామ్య గణతంత్ర వ్యవస్థ బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు, కాలనీవాసులు,మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ సభ్యులు,ఆర్.పి.లు, యూత్ సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

# హరి హర పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హన్మకొండ ప్రతినిధి జనవరి 26 (తరంగాలు)**

హరి హర పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు విద్యార్థులు జాతీయ నాయకుల వేషదారనలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొత్తపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ మన దేశం నేడు 76 వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటుంది.ఈ సందర్భంగా మన స్వేచ్ఛ మన హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం ఓసారి స్మరించుకోవాలి.వారి త్యాగాలను తలుచుకున్నప్పుడల్లా మన హృదయాలు గర్వంతో, కృతజ్ఞతతో నిండిపోవాలన్నారు. నేడు దేశమంతటా ఆనందోత్సవాలతో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా స్వాతంత్ర సమరయోధులకు, అమరవీరులకు, భారత రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పిస్తున్నాను.దాదాపు రెండు వందల సంవత్సరాల బ్రిటిష్ పాలన అనంతరం 1950 లో భారత్ కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద,ం లౌకిక ,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనల్ని



మనం పరిపాలించుకోవడానికి దేశానికి రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శినికులు, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాం.ప్రజా సేవకులుగా,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న మన ప్రయాణం ఫలప్రదం కావాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. దేశ భక్తుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో మన సంస్కృతి,సంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.భారతదేశం 1950 జనవరి 26 న పూర్తి గణతంత్ర దేశం గా మారిందని,భారతదేశం గణతంత్ర దేశంగా మారి 76 సంవత్సరాలైంది. గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న ప్రతిసారీ గొప్ప ప్రజాస్వామ్య దేశంలో మనం పుట్టినందుకు గర్వంగా తలెత్తుకోవాలి .మనందరం కులం, మతం,భాష,ప్రాంతాలవారీగా కాకుండా భారత పౌరులుగా గుర్తింపును పొందాలి. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు, సమాన హక్కులు ఉంటాయి.మన దేశం అన్ని రంగాలలో గొప్ప ప్రగతిని సాధించాలని కోరుకుందాం.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన దేశం కీలకంగా మారాలని అభిలషిద్దాం అని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ కొత్తపల్లి రమేష్ బాబు,అకౌంటెంట్ సుమలత,సుమతి,అపర్ణ, లావణ్య, రాజు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టణం లోని హైటెక్ సిటీ ముందు ట్రాక్టర్ల ర్యాలీ

**-సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన**

**తరంగాలు ప్రతినిధి జనవరి 26**

మంచిర్యాల పట్టణం లోని హైటెక్ సిటీ ముందు ట్రాక్టర్ల ర్యాలీ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన ఈ సందర్భంగా ఎస్ కే ఎం నాయకులు కొండు బానే ష్ జిల్లా కార్యదర్శి, రత్నం తిరుపతి జిల్లా అధ్యక్షులు, లాల్ కుమార్ జిల్లా నిర్మాణ బాధ్యులు, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఉదాసీనత పట్ల తీవ్ర ఆందోళనతో ఈరోజు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించడం తో పాటు పరిష్కారాలను కోరడంలో మీ సహాయం కోసం రైతు సంఘం సమస్యలను,ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ పై కొత్త జాతీయ విధాన ముసాయిదాను విడుదల చేసింది.ఇది 13 నెలలు రైతుల చారిత్రాత్మకమైన ఉద్యమాన్ని ముగించడానికి ఉపసంహారించబడిన 3 వ్యవసాయ చట్టాలను తిరిగి రూపొందించింది.ఈ ముసాయిదా అన్ని వ్యవసాయ కార్యకలాపాలను ప్రవేట్ ట్ కార్పొరేషన్ల మరియు బహుళ జాతి కంపెనీల నియంత్రణలోకి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుంది అన్ని ఏపీఎంసీ మార్కెట్ యార్డులను ఒకే ఐక్య మార్కెటింగ్ నిర్మాణం కిందకు తీసుకురావాలని ఇది ప్రతిపాదిస్తుంది దీనిలో వాటిని పి పి మేడ్ కింద తిరిగి అభివృద్ధి చేయాలి,డిజిటల్ మేడ్ కింద అనుసంధించాలి కార్పొరేట్ నియంత్రణలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం క్లస్టర్ విభేశాయాన్ని అభివృద్ధి చేయడానికి పిఎఫ్ఓల ద్వారా కాంట్రాక్టు వ్యవసాయాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించింది ఇది కార్పొరేట్ నియంత్రణలో ఉన్న మార్కెటింగ్ విలువ జోడింపు గొలుసులు,ఆహార ఎగుమతుల నెట్వర్కు సరఫరా కోసం అన్ని వర్గాల రైతులను బంధిస్తుంది ఇది రైతుల



స్వాతంత్ర్యానికి తీవ్ర ముప్పు,ఇది వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలను బలహీనపరుస్తుంది.ఇది రైతులను మరింత పేదరికంలోకి నెట్టి రుణగ్రస్తులను చేస్తుంది వారి భూమి,స్వేచ్ఛ రెండింటిలోని కోల్పోతుంది.ఈ విధానం ఎమ్మెస్ పి,ప్రభుత్వ సేకరణతో పాటు పిడిఎస్ రేషన్ పంపిణీ పై పూర్తిగా మౌనంగా ఉంది ఇది రైతు వ్యతిరేక పేద కార్మికుల వ్యతిరేక ధోరణి బహిర్గతం చేస్తుంది,ఈ ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాన్ని దయచేసి పరిశీలించి దీనికి వ్యతిరేకంగా మీ బలమైన స్వరాన్ని వినిపించాలని మేము మిమ్మల్ని కోరుతున్నాము మీరు మీ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ విధానాన్ని తిరస్కరిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించాలని అలాగే కేంద్ర ప్రభుత్వానికి వెంటనే తెలియజేయాలని కూడా మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.ఢిల్లీ సరిహద్దులో 3 వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు జరిగిన ఉద్యమం ముగింపులో భారత రైతులు ప్రభుత్వాన్ని లేపిత పూర్వకంగా ఆమె కోసం అభ్యర్థించారు.డిసెంబర్ 9, 2021 నాటి తన లేఖలో రైతుల పెండింగ్ డిమాండ్లకు పరిష్కారం కనుక్కోవడానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం లిఖితపూర్వకంగా పేర్కొన్నది రైతులను సంప్రదించకుండా కొత్త విద్యుత్ చట్టాన్ని తీసుకురావద్దని కూడా రాసింది.రైతుల ప్రధాన డిమాండ్లలో అన్ని పంటలకు %ఎ% 2౦50 శాతం వద్ద అన్ని పంటలకు ఎం ఎస్ పి మంజూరు అన్ని పంటల సేకరణకు చట్టపరమైన హామీ మరియు రైతులు,వ్యవసాయ కార్మికుల అన్ని రుణాలను మాఫీ చేయడం వంటివి ఉన్నాయని ప్రభుత్వానికి బాగా తెలుసు,అందరికీ తెలుసు ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు సాగకపోవడం చాలా దురదృష్టకరం మరోవైపు విద్యుత్ చట్టంలో ని సుంకాల పెంపు స్మార్ట్ మీటర్లు మొదలైన నిబంధనలను అమలు చేసింది ట్యూబ్ వెల్ లకు ఉచిత విద్యుత్,అన్ని గ్రామీణ వినియోగదారులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం ఎస్కేయం ఒత్తిడి చేస్తుంది పెంచిన బిల్లులను పంపడం,రైతులను భయభ్రాంతులకు గురి చేయడం ఆపాలని,అన్ని స్మార్ట్ మీటర్లను తొలగించాలని మేము మిమ్మల్ని కోరుచున్నాము.భారతదేశ రైతులకు ఆయన చేసిన లిఖితపూర్వక వాగ్దానం గురించి ప్రధానమంత్రి కి దయచేసి గుర్తు చేయాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము మోడీజీ తన ప్రభుత్వం సబ్ కాసథ్ సబ్కా వికాస్ కోసం అని చెబుతుండగా ఈ కార్పొరేట్ అనుకూల ఎజెండాను ముందుకు తీసుకురావడం విచారకరం అయినా ప్రభుత్వం రైతులు మరియు కార్మికుల అప్పులను విస్మరించి కార్పొరేట్ల రూపాయలు 16 లక్షల కోట్ల విలువైన రుణాలను కూడా మాఫీ చేసింది,ఎస్ కే ఎం సంయుక్త కిసాన్ మోర్చా, కార్యక్రమంలో శ్రీకాంత్, మల్లయ్య,చందు,శంకర్, తదితరులు పాల్గొన్నారు,

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**హన్మకొండ ప్రతినిధి జనవరి 26 (తరంగాలు)**

76వ గణతంత్ర్య వేడుకల సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం అతిథులతో కలసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ క్లబ్ గౌరవ సభ్యులకు ఫిబ్రవరి మొదటి వారం నుండి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నామని ప్రకటించారు.క్లబ్ లో సభ్యత్వం లేని వారు ఏదైనా సమాచారం కోసం వస్తే అభ్యంతరం లేదని,కానీ పదే పదే వచ్చి క్లబ్ వాతావరణాన్ని చెడగొడితే ఊరుకోబోమని హెచ్చరించారు.అర్హత ఉన్న వర్కింగ్ జర్నలిస్టులైన క్లబ్ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పూర్వ బాధ్యులు,వివిధ యూనియన్ల నేతలు పీవీ మదన్ మోహన్,పిన్నా శివకుమార్,గడ్డం కేశవమూర్తి, గడ్డం రాజిరెడ్డి,శ్రీ రాం రాంచందర్, మసకపురి సుధాకర్,తోట సుధాకర్,అర్షం రాజ్ కుమార్, తడక రాజ్ నారాయణ,కంకణాల సంతోష్,మ్యాడం రజినీకుమార్, బూరం ప్రశాంత్,తాల్లపల్లి వేణు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీనివాస్,కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, అల్లం రాజేష్ వర్మ,యంసాని శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీ వలిశెట్టి సుధాకర్,పొడిచెట్టి



విష్ణువర్ధన్,ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మటి శ్రీకాంత్,ఎండీ నయీం, ఆంజనేయులు,సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు వేముల నాగరాజు పుట్టినరోజు సందర్భంగా క్లబ్ హాలో లో జర్నలిస్టుల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు.

# యామ్స్ పెన్ దినపత్రిక.. నూతన క్యాలెండర్ (2025) ఆవిష్కరణ..

-డబ్ల్యూ జె ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ
-ప్రతి అక్షరం ప్రజా సమస్యల పరిష్కార కోసమే
-యామ్స్ పెన్ ఎడిటర్ యాంసాని శ్రీనివాస్,అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్
-39 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం.. నిష్పక్షపాతి,నిబద్ధతకు నిలువెత్తు సాక్షం..
-ఒకేసారి తెలుగు ఇంగ్లీషులో క్యాలెండర్ ఆవిష్కరణ అభినందనీయం..
-యాంసాని శ్రీనివాస్ ను.. అభినందించిన.. అతిథులు.



**తరంగాలు ప్రతినిధి కరీంనగర్**
పత్రికా రంగంలో 39 సంవత్స రాల సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్ట్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ యాంసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన దినపత్రిక యామ్స్ పెన్ తెలుగు,ఇంగ్లీష్ భాషలలో రూపుదిద్దుకున్న సందర్భంగా దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కరీంనగర్ డబ్ల్యూజేఐ కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా తాడూరి కర్ణాకర్ మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన యాంసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపు దిద్దుకుంటున్న యమ్స్ పెన్ దినపత్రిక ఏకకాలంలో తెలుగు ఇంగ్లీష్ భాషలలో రావడం సంతోష దాయకమన్నారు అనతి కాలంలోనే ప్రజాదారణ పొంది అంచలంచెలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.అనంతరం ఎన్ ఎస్ రావు మాట్లాడుతూ యాంసాని శ్రీనివాస్ సారధ్యంలో ఏకకాలంలో తెలుగు ఇంగ్లీషులో వెలుపడుతున్న దినపత్రిక ప్రజల ముందుకు రావడం సంతోషకర విషయం అన్నారు.పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో పత్రికా రంగం ఎంతో విస్తరించిందన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. డబ్ల్యూ జే ఐ వరంగల్ కన్వీనర్ పులి శరత్ కుమార్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకపోవడం తద్వారా వివిధ దశల్లో తిరిగి ఉత్పన్నం కావడం శోచనీయం అలాంటి సందర్భంలో పత్రికల ద్వారా ప్రచురితమయ్యే అన్ని రకాల సమస్యలను ప్రభుత్వము ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. యామ్స్ పెన్ దినపత్రిక నిబద్ధత కలిగిన విలేకరులతో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తారని,ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించే దిశగా పనిచేస్తారని యాప్స్ పెన్ యాజమాన్యం ధీమా వ్యక్తం చేశారు.అనంతరం పలువురు జర్నలిస్టులు యామ్స్ పెన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ జె ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్,దుస్స గౌరీ శంకర్,ఆడేపు లక్ష్మీనారాయణ,డి ఎస్ ప్రసాద్, ఎన్ ఎస్ రావు,పులి శరత్ కుమార్,కల్వ సురేష్ యాదవ్ సీనియర్ జర్నలిస్టులు యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,హన్మకొండ రిపోర్టర్లు సమ్మాలాల్ సిద్ధూ,చింత పట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జయ నర్సింగ్ కాలేజిలో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు.

**హన్మకొండ ప్రతినిధి జనవరి 26 (తరంగాలు)**
భారతదేశ 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భముగ హన్మకొండ జయ నర్సింగ్ కాలేజి లో జరిగిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఏఐసిసి సభ్యులు సీనియర్ కాంగ్రేసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసారు. ఈ సందర్భముగ బొద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్నివర్గాల సబ్బండ జాతి ప్రజలు దేశంలో పెద్ద పండుగలాగ జరుపుకొనేవి రెండే రెండు ఒకటి స్వాతంత్ర్య దినోత్సవం,రెండువది గణతంత్ర దినోత్సవ మని మాట్లాడుతూ వాటి ప్రాముఖ్యతలు ఈనాటి తరాలకు తెలియపరచుటకు వాటిని రక్షించుటకు కొరకు ఈ నాటి యువతరం ఆదర్శంగా ఉండి సమాజంలో ఒక బాధ్యత వహించాలని కోరారు.భారత దేశ మెుట్ట మెుదటి ప్రధాన మంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ప్రముఖ స్వాంతత్ర సమరయోధులు దూర దృష్టితో దేశం కోసం ప్రజల కోసం సమ సమాజ నిర్మాణం కోసం అట్టడుగు స్థాయి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం,స్వాతంత్ర్య పరిరక్షణ



కోసం దేశం మూడు పువ్వులు ఆరు కాయలు గా విరా జిల్లుటకు ప్రజలకోసం ప్రజా హక్కులకు కోసం ఎలాంటి విఘాతం ఏర్పడకుండా ప్రజా పరిపాలన రాజ్యాంగానికి లోబడి చక్కటి పరిపాలను అందించాలని అందుకోసం పటిష్ట పునాదిని పూజ్య బాపూజి గాంధీ మహాత్ముడి సూచనలతో బాబాసాహెబ్ అంబేత్కర్ అధ్యక్షతన మేధావులతో జంబో కమిటీని ఏర్పాటు చేసి ప్రపంచం మొంతం కలియ తిరిగి ప్రజా హక్కులు,ప్రజా పరిపాలనలు భారత దేశంలో అమలు పరచుటకు మంచి వాటిని గుర్తించి మన రాజ్యాంగాన్ని చరించమని ఏర్పాటు చేయడం వలన ఈనాడు మన భారత దేశం ప్రపంచం లో మంచి ప్రజాస్వామ్య దేశంగా అభివ్రుద్ధి పథంలో వేగంగా దూసుకు పోతుందని కొనియాడారు.అనంతరము గణతంత్ర దినోత్సవ సందర్భముగ నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విధ్యార్థిని విధ్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో కాలేజి కోఆర్డినేటర్ ఇబ్రహిమ్ ప్రిన్సిపాల్సు కవిత, ప్రియాబుల్, జిల్లా కాంగ్రేసు కార్మిక సంఘ అధ్యక్షులు కూర వెంకట్,రాష్ట్ర యువజన కాంగ్రేసు నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి,8వ డివిజన్ కాంగ్రేసు అధ్యక్షులు తక్కల్లపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్పూర్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, జనవరి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో కురుమ సంఘం కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కురుమ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపార త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని పరిపూర్ణం చేసి, జాతీయ సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తోంది భారత రాజ్యాంగం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనేలా ప్రజాస్వామ్య వ్యవస్థ అమల్లోకి వచ్చిన శుభదినం నేడు. రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకుంటూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో తాజ్పూరి గ్రామ శాఖ కురుమ సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ మహిళా కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి



**ఆలేరు ఆర్సీ, జనవరి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలంగాణ మహిళా కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి జాతీయ జెండ ఎగురవేయగా, పోలీసులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, అధికారులకు గౌరవ వందనం చేశారు. అనంతరం పలు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి విద్యార్థులకు వారికి మెమొంటోలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ద్వారా ప్రజలకు అందజేస్తున్న పథకాలను శకటాల రూపంలో ప్రదర్శించారు.ఆ తర్వాత అన్ని శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించారు. ఆ తర్వాత భువనగిరి,పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తా వద్ద, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 26 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని జమండ్లపల్లి గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. జెడ్పి ఎస్ఎస్ హై స్కూల్ హెడ్ మాస్టర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడి పెల్లి రవి, కొరివి లింగస్వామి నిమ్మ నరసయ్య కాల్ సాని నరసింహారెడ్డి రవీంద్ర చారి దండం ప్రసాద్ సుదర్శన చారి పాపా చారి కొంత లింగారెడ్డి పిట్టల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ఆలేరు ఆర్సీ, జనవరి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు 78వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం కార్యాలయాల ముందు ఆయాశాఖల ఉన్నతాధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పోలీసు స్టేషన్లో ఎస్సై కృష్ణయ్య పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.

## గణతంత్ర దినోత్సవాన్ని విస్మరించిన రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు




**ఆలేరు ఆర్సీ, జనవరి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్ మండలంలో ఆదివారం రోజు గణతంత్ర దినోత్సవాన్నీ విస్మరించిన రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు విడిబి ఎన్ హేచ్ 930పి యాజమాన్యం. కనీసం జెండా కూడా ఎందుకు ఎగరయ్యలేదని అడగిన వారికి ఆగస్టు 26 తప్ప ఈ జనవరి 26 మాకు తెలవదు మేము చేయము అని పొంతన లేని సమాధానం ఇంచార్జ్ సురేష్ రెడ్డి చెప్పడం జరిగింది. వెంటనే బిజెపి నాయకులు కార్మికులతో వర్క్ బంజేపీయడం జరిగింది. మాజీ ఎంపీపీ మండల సందీప్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## మాచర్ల రమేష్ జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 26 (తరంగాలు)**
ఆత్మీయులు స్నేహశీలి 5 ఏ ఎం వాకర్స్ మిత్రుడు మాచర్ల రమేష్ జన్మదిన సందర్భంగా బైపాస్ రోడ్ లో ఉన్న తిరుమల నర్సరీ గార్డెన్ యందు జన్మదిన వేడుకలు మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఒక పూల మొక్కను బహుకరించిన మిత్రబృందం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి , అంబేద్కర్ సంఘం నాయకులు కామ సంజవ రావు, ఉషోదయ వాకర్ అసోసియేషన్ పాల బిందెల మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ ,ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు కళ్ళం వీరారెడ్డి, టు వీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల విక్రం గౌడ్, ఉపాధ్యాయులు సదానందం, సుధీర్ రెడ్డి రాజేందర్, మెడికల్ రవి, పరంధామయ్య, మా అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు ,జనం సాక్షి రిపోర్టర్ మధు, సమ్మట వెంకన్న గౌడ్, తెల్లబోయిన లక్ష్మయ్య , తదితరులు పాల్గొని కార్యక్రమం విజయంతం చేయడం జరిగింది.